ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -284 | పేజీలు - 8 వెల - 03/- | గురువారం 29 జనవరి 2026

# టిడ్కో ఇళ్ల రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ

## పరిశ్రమలకు భూ కేటాయింపులకు మంత్రిమండలి ఆమోదం

- పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు అదనపు నిధులు మంజూరు
- విశాఖలో ఏఐజీ ఆసుపత్రి ఏర్పాటుకు 9 ఎకరాల భూమి కేటాయింపు
- టిడ్కో ఇళ్ల మౌలిక వసతుల కోసం రూ.4,450 కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ
- అమరావతిలో వీధిపోటు ప్లాట్ల స్థానంలో వేరేవి ఇచ్చేందుకు రైతులకు అవకాశం
- అంతర్జాతీయ అథ్లెట్ జ్యోతి యర్రాజీకి గ్రూప్-1 ఉద్యోగం, ఇంటి స్థలం



**అమరావతి,జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. పోలవరం ప్రాజెక్టును వేగవంతం చేయడం, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాలపై కేబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. సమావేశం అనంతరం సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.

మిగతా 2లో...

## మహారాష్ట్ర డిప్యూటీ సీఎం
# అజిత్ పవార్ దుర్మరణం

### బారామతిలో కూలిన ప్రయివేట్ జెట్‌ - మరో నలుగురు మృతి



## విజిబిలిటీ లేకపోవడమే కారణమా?

### ప్రధాని సహా పలువురు ప్రముఖుల సంతాపం
### నేడు అంత్యక్రియలు -విచారణ జరుపుతున్న ఏఏఐబీ, డీజీసీఏ

**పూనే : జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)**
మహారాష్ట్రలో బుధవారం ఉదయం జరిగిన విమాన ప్రమాదంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ (66) దుర్మరణం పాలయ్యారు. ఆయనతో పాటు విమానంలో ప్రయాణించిన మరో నలుగురు వ్యక్తులు కూడా చనిపోయారు. వీరు ప్రయాణిస్తున్న వీఎస్‌ఆర్ వెంచర్స్ సంస్థ (ఢిల్లీ)కు చెందిన లియర్‌జెట్-46 విమానం పూనే జిల్లాలోని బారామతి సమీపంలో కుప్పకూలిపోయింది. విమాన రాడార్ అందించిన డేటా ప్రకారండఉదయం 8.10 గంటలకు ఈ విమానం ముంబయిలో బయలుదేరింది. మిగతా 2లో...

# జంగల్ రాజ్‌లా రెండేళ్ల పాలన

- మద్యం, ఇసుక మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపణ
- టీడీపీ ఎమ్మెల్యేలు మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నా చర్యలు శూన్యమని వ్యాఖ్య
- సంక్రాంతి పండుగను జూదం, అశ్లీల నృత్యాలతో భ్రష్టు పట్టించారని విమర్శ
- మరో ఏడాదిన్నరలో పాదయాత్ర చేపట్టి ప్రభుత్వాన్ని ఎండగడతానన్న జగన్




2లో.

# ఆధార్ సేవలు ఇకపై ఇంట్లోనే..

## వచ్చేసింది కొత్త యాప్!

- ఆధార్ సేవలను సులభతరం చేస్తూ కొత్త యాప్ పూర్తి వెర్షన్ విడుదల
- ఇంటి నుంచే మొబైల్ నంబర్, అడ్రస్ అప్‌డేట్ చేసుకునే సౌకర్యం
- ఒకే యాప్‌లో కుటుంబ సభ్యుల 5 ఆధార్ కార్డుల నిర్వహణ
- బయోమెట్రిక్ లాకింగ్, క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో పటిష్ట భద్రత
- ఆఫ్‌లైన్‌లో వివరాలు పంచుకునేందుకు సెలెక్టివ్ షేర్ ఆప్షన్

**ఢిల్లీ జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)**
ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట ప్రాధికార సంస్థ శుభవార్త చెప్పింది. ఆధార్ సేవలను మరింత సులభతరం చేస్తూ సరికొత్త ఫీచర్లతో కూడిన కొత్త ఆధార్ యాప్ పూర్తి వెర్షన్‌ను బుధవారం అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా పౌరులు ఇకపై ఇంటి నుంచే అనేక ఆధార్ సంబంధిత సేవలను సులభంగా పొందవచ్చు. మిగతా 2లో...




# మేడారం.. జనసంద్రం

- ఘనంగా మహాజాతర ప్రారంభం
- కొలువు తీరిన సారలమ్మ
- పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు
- గద్దెలకు చేరిన పగిడిద్దరాజు, గోవిందరాజు
- నేడు సమ్మక్క రాక..
- పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు



**వరంగల్ జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)**
మేడారం.. జనసంద్రమైంది. రెండేండ్లకోసారి జరిగే సమ్మక్క-సారలమ్మ మహాజాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. వేలాది మంది సందర్శకులు పోటెత్తారు. జయజయ ధ్వానాల నడుమ, డోలు వాయిద్యాలు, ఆదివాసీ యువతుల నృత్యాలు, మహిళల పొర్లుదండాల మధ్య కాక కిరణ్ కొమ్ము ఊదుతూ ముందుకు సాగగా.. సారలమ్మను ప్రధాన వడ్డె కాక సారయ్య గద్దెలపై ప్రతిష్ఠించారు. బుధ వారం సాయంత్రం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలపైకి చేరడంతో మేడారం మహాజాతరలో తొలి అంకం ముగిసింది.

# వికసిత్ భారత్‌కు 2026 పునాది
## : రాష్ట్రపతి ముర్ము

### పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం


- ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల



2లో.

# గ్రూప్-2 తుది ఎంపిక జాబితా విడుదల

- మొత్తం 905 పోస్టులకు గాను 891 మంది ఎంపిక
- హారిజంటల్ రిజర్వేషన్‌తో 25 పోస్టుల్లో మార్పులకు అవకాశం
- కోర్టు ఆదేశాలతో 2 క్రీడా కోటా పోస్టులు రిజర్వ్
- న్యాయస్థానంలో కేసుల కారణంగా ఫలితాల్లో జాప్యం




2లో.

# అమిత్ షా-పవన్ భేటీ..

## ఉప్పాడ రక్షణ గోడ ప్రాజెక్టుపై ముందడుగు!

- సీ వాల్ ప్రతిపాదనలకు కేంద్రం నుంచి సానుకూల స్పందన
- రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులపై చర్చలు

**ఢిల్లీ జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలతో పాటు, ప్రత్యేకించి ఉప్పాడ తీర ప్రాంత కోత నివారణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. ఢిల్లీలోని అమిత్ షా నివాసంలోమిగతా 2లో...



# సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

- -మంత్రులు సవిత, డోల బాలవీరాంజనేయుల స్వామి, ఫరూక్ భేటీ
- -హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చ
- -నాణ్యమైన భోజనం, ఆరోగ్య భద్రతతో కూడిన విద్యే లక్ష్యం
- -ప్రత్యేక బృందాలతో హాస్టళ్ల నిరంతర పర్యవేక్షణ : మంత్రి సవిత

**అమరావతి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మెనూ అమలు, హాస్టళ్లలో పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య భద్రతతో పాటు సాంకేతిక విద్య పకడ్బందీగా అందించేలా చర్యలుమిగతా 2లో...



ప్రజా రిపబ్లిక్



# అమిత్ షా-పవన్ భేటీ..

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం 5 గంటల సమయంలో ఈ సమావేశం జరిగింది.

ఉప్పాడ ప్రాంతంలో సముద్రపు కోతను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారంగా 'సీ ప్రొటెక్షన్ వాల్' (సముద్ర రక్షణ గోడ) నిర్మాణ ప్రతిపాదనపై పవన్ చర్చించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పురోగతిని ఆయన అమిత్ షాకు వివరించారు. కాకినాడ జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఈ ప్రతిపాదనను జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (చీణహీూ) టెక్నికల్ అడ్వైజరీ కమిటీకి సమర్పించింది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడం పట్ల పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. సుమారు రూ. 320-323 కోట్ల అంచనా వ్యయంతో ఈ రక్షణ గోడను నిర్మించనున్నారు.పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ పరిధిలోనే ఉప్పాడ ఉంది. అక్కడి ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సముద్రపు కోత సమస్యకు కేంద్రం సహకారంతో శాశ్వత పరిష్కారం కనుగొంటానని ఆయన గతంలో హామీ ఇచ్చారు. ఆ దిశగా ఈ భేటీ ముందడుగుగా కనిపిస్తోంది. సమావేశం ఫలప్రదంగా జరిగిందని పవన్ తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు.

ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ పలువురు కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. ఇందులో భాగంగానే అమిత్ షాతో భేటీ అయ్యారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కూడా సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి పనులపై చర్చించినట్లు జనసేన వర్గాలు తెలిపాయి.

# సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టింది. దీనిలో భాగంగా మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం భేటీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారంతో పాటు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు, కాస్మొటిక్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల కడుపు నింపేలా సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు, వార్డెన్లకు, ఇతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ పెట్టామన్నారు. హాస్టళ్లలో రుచికరమై భోజనం తయారీకి కుక్, కమాటీ పోస్టులు భర్తీ చేశామన్నారు. త్వరలో బీసీ హాస్టళ్లలో పారిశుద్ధ్యం అమలు కోసం సిబ్బందిని నియమించనున్నామన్నారు. సాంకేతి విద్య కోసం గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హాస్టళ్ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు కూడా అందజేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాల బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల తనిఖీకి ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ బృందాలు తరుచూ హాస్టళ్లను సందర్శించి, పనితీరు మెరుగుకు కృషి చేస్తాయని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయా సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

# ఆధార్ సేవలు ఇకపై ఇంట్లోనే..

(మొదటి పేజీ తరువాయి)

ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే కీలకమైన మార్పులు చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు.గతంలో ఉన్న యాప్ కంటే ఈ కొత్త యాప్ ఎన్నో ఆధునిక ఫీచర్లను అందిస్తోంది. వాస్తవానికి ఈ యాప్‌ను 2025 నవంబర్‌లో పరిచయం చేసినా, ఇప్పటివరకు పరిమిత సేవలు మాత్రమే అందుబాటులో ఉండేవి. తాజాగా పూర్తిస్థాయి వెర్షన్‌ను విడుదల చేయడంతో మొబైల్ నంబర్, ఇంటి చిరునామా వంటి వివరాలను ఇంటి నుంచే అప్‌డేట్ చేసుకోవచ్చు. యాప్‌లోని ప్రొఫైల్ సెక్షన్‌లో ఒకేసారి తమ కుటుంబ సభ్యులకు చెందిన 5 ఆధార్ కార్డులను యాడ్ చేసుకుని, వాటిని కూడా నిర్వహించుకునే వీలుంది.ఈ కొత్త యాప్‌లో భద్రతకు పెద్దపీట వేశారు. 'సెలెక్టివ్ షేర్' ఆప్షన్ ద్వారా ఆధార్ నంబర్ మొత్తం చెప్పకుండానే ఆఫ్‌లైన్‌లో గుర్తింపును ధ్రువీకరించుకోవచ్చు. ఈ ఫీచర్‌తో యూజర్లు తమ ఫొటో, పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి వివరాల్లో వేటిని షేర్ చేయాలో ఎంచుకోవచ్చు. దీనివల్ల గోప్యతకు భంగం కలగకుండా గుర్తింపును ధ్రువీకరించుకోవడం సాధ్యమవుతుంది. దీంతో పాటు బయోమెట్రిక్ లాకింగ్ (వేలిముద్ర, ముఖం, కనుపాప లాక్) ఫీచర్‌తో అదనపు భద్రతను పొందవచ్చు.ఒకవేళ ఫోన్ పోయినా లేదా దొంగిలించబడినా, యాప్ నుంచి ఆటోమేటిక్‌గా లాగ్ అవుట్ అవుతుందని యూఐడీఏఐ స్పష్టం చేసింది. యూఐడీఏఐ, కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీవత్) సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ యాప్ ప్రస్తుతం 13 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది.

**యాప్ డౌన్‌లోడ్, వెరిఫికేషన్ ఎలా చేసుకోవాలంటే..!**

పౌరులు ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇన్‌స్టాల్ చేశాక, గుర్తింపు ధ్రువీకరణ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం రెండు రకాల ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ పద్ధతులు ఉన్నాయి. పాస్‌వర్డ్ ప్రొటెక్టెడ్ ఆధార్ ఫైల్ ద్వారా అవసరమైన సమాచారాన్ని మాత్రమే పంచుకోవడం ఒక విధానం కాగా, యాప్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయడం మరో విధానం. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత వినియోగదారులు ఆధార్ సంబంధిత సేవలను సులభంగా, సురక్షితంగా పొందవచ్చు.

# గ్రూప్-2 తుది ఎంపిక జాబితా విడుదల

**అమరావతి,జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-2 తుది ఎంపిక జాబితాను విడుదల చేసింది. కొంతకాలంగా ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న అభ్యర్థుల నిరీక్షణకు తెరపడింది. మొత్తం 905 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా, ప్రస్తుతానికి 891 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది.

అయితే, ఈ 891 పోస్టుల్లో 25 పోస్టుల ఫలితాలు హైకోర్టు తీర్పునకు లోబడి ఉంటాయని, హారిజంటల్ రిజర్వేషన్ల కారణంగా వీటిలో మార్పులు జరిగే అవకాశం ఉందని కమిషన్ స్పష్టం చేసింది. మిగిలిన 866 పోస్టుల ఎంపికలో ఎలాంటి మార్పు ఉండబోదని తెలిపింది. హైకోర్టు ఆదేశాల మేరకు క్రీడా కోటాకు చెందిన రెండు పోస్టులను (న్యాయశాఖ ఏఎస్‌వో, ఎక్సైజ్ ఎస్ఐ) పక్కనపెట్టారు.

# వికసిత్ భారత్‌కు 2026 పునాది

## : రాష్ట్రపతి ముర్ము -పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

**ఢిల్లీ జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఢిల్లీలోని పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 29న (గురువారం) ఆర్థిక సర్వేను, ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. గడిచిన ఏడాది వేగవంతమైన ప్రగతి, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలిచిపోయిందన్నారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో 2026వ సంవత్సరం ఒక కీలకమైన పునాది సంవత్సరంగా నిలుస్తుందని ఆమె అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో భారత్ అన్ని ప్రధాన రంగాలలో తన పునాదులను పటిష్ఠం చేసుకుందని, భవిష్యత్ వృద్ధికి బలమైన మార్గాన్ని నిర్మించుకుందని పేర్కొన్నారు.బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు. శ్రీ గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్, బిర్సా ముండా, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ప్రస్తావించారు. దేశం తన పూర్వీకుల సేవలను గౌరవించుకున్నప్పుడు, యువతరంలో స్ఫూర్తి రగులుతుందని, అది అభివృద్ధి చెందిన భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని రాష్ట్రపతి తెలిపారు. కాగా, సమావేశాలకు ముందు మంగళవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఓట్ల దొంగతనం ఆరోపణలు, ఓటర్ల జాబితా సవరణ, ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం వంటి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామని కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో తెలిపింది.

## టిడ్కో ఇళ్ల వసతుల కోసం రూ.4,450 కోట్ల

# రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ

(మొదటి పేజీ తరువాయి)


**పోలవరం పూర్తికి అదనపు నిధులు**

వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. డ్యామ్ నిర్మాణానికి అవసరమైన రాయిని సేకరించేందుకు రూ. 247 కోట్లు, లెఫ్ట్ సైడ్ కనెక్టివిటీలో నావిగేషన్ టన్నెల్ నిర్మాణం కోసం రూ. 4.49 కోట్ల అదనపు బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. డ్యామ్ నిర్మాణానికి 71.63 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి అవసరం కాగా, గతంలో తవ్విన రాళ్లలో 50% మాత్రమే నాణ్యంగా ఉన్నాయని, అందువల్ల హిల్ నెం. 902 నుంచి కొత్తగా రాయిని వెలికితీయడానికి ఈ నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ పనులను మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ (మీజుఞూ)కు అప్పగించారు.

**గృహ నిర్మాణం, అమరావతిపై కీలక నిర్ణయాలు**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద టిడ్కో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతుల కోసం హడ్కో నుంచి రూ. 4,450 కోట్ల రుణం పొందేందుకు ఏపీ టిడ్కోకు ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీని కేబినెట్ రాటిఫై చేసింది. గత ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రభుత్వం జూన్ నాటికి పెండింగ్ ఇళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి స్పష్టం చేశారు. కొత్తగా ఇళ్ల కోసం వచ్చిన 10 లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, 2029 నాటికి అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యమని సీఎం ఆదేశించినట్లు తెలిపారు.

అమరావతిలో భూసమీకరణలో భాగంగా ప్లాట్లు పొందిన రైతుల్లో వీధిపోటు, ఇతర వాస్తు సమస్యలు ఉన్న 112 మందికి వేరే ప్లాట్లు కేటాయించేందుకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అధికారం ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ అవకాశం ఒరిజినల్ అలాటీలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది. అలాగే, రాజధాని



ప్రాంతంలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే రూ. 5000 పెన్షన్‌ను, వారి తల్లిదండ్రులు మరణిస్తే మైనర్ పిల్లలకు బదిలీ చేసేందుకు కూడా ఆమోదం లభించింది.

**పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులకు ప్రోత్సాహం**

విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించేందుకు ఏఐజీ (ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ) ఆసుపత్రి ఏర్పాటుకు ఎండాడలో 9.04 ఎకరాల భూమిని కేటాయించారు. ఎకరాకు రూ. 5 కోట్ల చొప్పున ఈ భూమిని కేటాయించినట్లు మంత్రి తెలిపారు.

రిలయన్స్ ఇండస్ట్రీస్ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల కోసం అవసరమైన నేపియర్ గ్రాస్ పెంపకానికి భూములను కేటాయించారు. ప్రకాశం, అన్నమయ్య జిల్లాల్లో సుమారు 1544 ఎకరాలను ఎకరాకు రూ. 15,000 వార్షిక లీజు ప్రాతిపదికన కేటాయించారు.

ఇక కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టుల వద్ద ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధికి అవసరమైన భూములను ఏపీ మారిటైమ్ బోర్డుకు బదలాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో మెగా టెక్స్‌టైల్ పార్క్ కోసం ఏపీఐఐసీకి 77.33 ఎకరాలను ఎకరాకు రూ. 7.5 లక్షల చొప్పున కేటాయించారు. దీంతోపాటు రాష్ట్రంలో మెగా సోలార్ ప్లాంట్ల నిర్మాణం కోసం అనంతపురం, అన్నమయ్య, నంద్యాల జిల్లాల్లో వేల ఎకరాల భూమిని లీజుకు ఇచ్చేందుకు కూడా మంత్రిమండలి అంగీకరించింది.

**అథ్లెట్ జ్యోతి యర్రాజీకి అండగా ప్రభుత్వం**

అంతర్జాతీయ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత కుమారి యర్రాజి జ్యోతి ప్రతిభను గుర్తిస్తూ ఆమెకు గ్రూప్-1 స్థాయి ఉద్యోగం, విశాఖపట్నంలో 500 గజాల నివాస స్థలం కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది. పేదరికం నుంచి వచ్చి దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న జ్యోతికి ఇప్పటికే ప్రభుత్వం రూ. 76.25 లక్షల నగదు ప్రోత్సాహకాలు అందించిందని, భవిష్యత్తులో శిక్షణ కోసం కూడా ఆర్థిక సహాయం అందిస్తుందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.

**తిరుపతి లడ్డూ వివాదంపై చర్చ**

తిరుపతి లడ్డూ ప్రసాదం నాణ్యతపై వచ్చిన ఆరోపణల గురించి కేబినెట్‌లో చర్చ జరిగిందని మంత్రి తెలిపారు. లడ్డూలో కల్తీ జరిగిందన్నది వాస్తవమేనని, అయితే ఏ పదార్థాలు కలిపారనే దానిపై పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అధికారిక నివేదిక రాకుండా బాధ్యతగల ప్రభుత్వం మాట్లాడదని స్పష్టం చేశారు.ఇవే కాకుండా పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలలో అదనపు పడకలు, 837 కొత్త పోస్టుల మంజూరు, పలమనేరు ఏఎంసీకి భూమి బదలాయింపు, రాజకీయ పార్టీల కార్యాలయాలకు 50 సెంట్ల స్థలం కేటాయింపు వంటి పలు ఇతర నిర్ణయాలను కూడా మంత్రిమండలి ఆమోదించింది.

# జంగల్ రాజ్‌లా రెండేళ్ల పాలన

**అమరావతి,జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భీమవరం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడిచిన రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో 'జంగల్ రాజ్' నడుస్తోందని, 'దోచుకో, పంచుకో, తినుకో' అనే రీతిలో పాలన సాగుతోందని ఘాటుగా విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలన్నీ అబద్ధాలేనని తేలిపోయిందని అన్నారు.

"చంద్రబాబు ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రైతులు, మహిళలు, యువత సహా ఏ ఒక్క వర్గానికైనా మంచి జరిగిందా? మా ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేశారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించి ప్రతి హామీని నెరవేర్చిన పాలన మాది. కానీ ఇప్పుడు హామీలను మోసపూరితంగా గాలికొదిలేశారు. ఎన్నికలప్పుడు బాండ్లు పంచిపెట్టి ప్రజలను దగా చేశారు. ఇలాంటి మోసాలు చేసే వారిపై 420 కేసులు పెడతారు. కానీ చంద్రబాబు, ఆయన కూటమి నేతలు మాత్రం బయట తిరుగుతున్నారు," అని జగన్ విమర్శించారు.

రాష్ట్రంలో విచ్చలవిడి అవినీతి రాజ్యమేలుతోందని జగన్ ఆరోపించారు. "మద్యం వ్యాపారం మొత్తం మాఫియా చేతుల్లోకి వెళ్లింది. ప్రైవేట్ షాపులన్నీ వాళ్ల మనుషులకే ఇచ్చారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను వేలం పెట్టి మరీ అమ్ముకుంటున్నారు. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతూ, పర్మిట్ రూమ్‌లు నడుపుతూ, కల్తీ మద్యం అమ్ముతూ ప్రజల రక్తం తాగుతున్నారు. ఇసుక మా హయాంలో ప్రభుత్వానికి ఏటా రూ.750 కోట్లు ఆదాయం తెచ్చిపెడితే, ఇప్పుడు ఫ్రీ అని చెప్పి అక్రమంగా తవ్వేస్తూ రెట్టింపు ధరకు అమ్ముతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు," అని జగన్ ఆరోపించారు.

సంక్రాంతి పండుగను జూదం, అశ్లీల నృత్యాలతో భ్రష్టు పట్టించారని, ఇది జంగల్ రాజ్ కాకపోతే మరేమిటని ఆయన ప్రశ్నించారు. "రోడ్లపై రికార్డింగ్ డ్యాన్సులు, మొబైల్ వ్యాన్లలో మద్యం అమ్మకాలు జరిపారు. ఈ అరాచకాల కోసం నియోజకవర్గాల్లో వేలం పాటలు నిర్వహించారు. 'ఊపేయ్, కుదిపేయ్' అంటూ యూనిఫామ్‌లో ఉన్న డీఎస్పీనే ప్రోత్సహించడం సిగ్గుచేటు," అని మండిపడ్డారు.

టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. "కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఒక ప్రభుత్వ ఉద్యోగినిని రేప్ చేస్తే, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ వేధింపులతో ఒక ప్రిన్సిపాల్ ఆత్మహత్యాయత్నం చేస్తే చర్యలు లేవు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మంత్రి సంధ్యారాణి పీఏ, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్‌లపై తీవ్ర ఆరోపణలు వచ్చినా పట్టించుకోలేదు. స్వయంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ అశ్లీల నృత్యాలు చేస్తూ చిందులేస్తున్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడే వీరందరినీ ప్రోత్సహిస్తున్నారు," అని జగన్ ఆరోపించారు.ఇంకో ఏడాదిన్నరలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని, సుమారు 150కి పైగా నియోజకవర్గాల్లో పర్యటించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతానని జగన్ ప్రకటించారు. "కళ్లు తెరిచి మూసేలోగా మూడేళ్లు గడిచిపోతాయి. నా పాదయాత్ర మొదలైతే ప్రజల్లోనే ఉంటాను. చంద్రబాబు ప్రభుత్వ అన్యాయాలను ప్రతి ఇంట్లోనూ చర్చ జరిగేలా చేయాలి. కార్యకర్తలు సంఘటితంగా ఉండి, అనుబంధ విభాగాలను బలోపేతం చేయాలి. జగన్ 2.0లో కార్యకర్తలకే ప్రథమ స్థానం ఉంటుంది," అని ఆయన భరోసా ఇచ్చారు.

# మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత 8.45 గంటలకు రాడార్ నుంచి అదృశ్యమైంది. దట్టంగా మంచు కమ్ముకోవడంతో రన్‌వే సమీపంలో వెలుతురు తక్కువగా ఉన్నదని పైలట్ తొలుత సమాచారం ఇచ్చాడు. బారామతి విమానాశ్రయంలో విమానాన్ని దింపేందుకు పైలట్ ప్రయత్నించగా అది కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. నాలుగైదు పేలుడు శబ్దాలు వినిపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా ప్రమాద వార్త తెలియగానే ఎన్సీపీ (శరద్ పవార్) ఎంపీ సుప్రియా సూలే, అజిత్ సతీమణి సునేత్ర, కుమారుడు పార్థ్ భౌతికకాయాన్ని తరలించిన ఆస్పత్రికి వెళ్లారు.

**నేడు అంత్యక్రియలు**

విమాన ప్రమాదంలో అజిత్ పవార్ చనిపోయిన విషయాన్ని పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) ధృవీకరించింది. విమానంలో ఇద్దరు వ్యక్తులు (ఒక పీఎస్‌ఓ, ఒక అటెండెంట్), ఇద్దరు విమాన సిబ్బంది (పైలట్, ఫస్ట్ ఆఫీసర్) ఉన్నారని తెలిపింది. విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) బృందం విచారణ జరుపుతోంది. కాగా విమాన ప్రమాదంలో మరణించిన అజిత్ పవార్ భౌతికకాయానికి గురువారం ఉదయం 11 గంటలకు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరవుతారని తెలుస్తోంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు కూడా వస్తారని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలిపింది. అజిత్ పవార్ మృతికి సంతాప సూచకంగా మహారాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకూ మూడు రోజుల సంతాప దినాలు ప్రకటించింది. ఈ సమయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని అవనతం చేస్తారు. అధికారిక కార్యక్రమాలను నిర్వహించరు.

కేంద్ర మంత్రి ఏమన్నారంటేడ.

ప్రమాద సమయంలో బారామతి విమానాశ్రయంలో వెలుతురు తక్కువగా ఉన్నదని పైలట్ సమాచారం ఇచ్చారని, రన్‌వే కనిపించడం లేదని చెప్పారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానం గాలిలో కొంతసేపు చక్కర్లు కొట్టిందని, ఆ తర్వాత రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించినప్పుడు రన్‌వే కన్పిస్తుందా అని ఏటీసీ అడిగిందని, పైలట్ సానుకూలంగా స్పందించడంతో అనుమతి ఇచ్చిందని వివరించారు. అయితే ఆ వెంటనే విమానం కూలిపోయిందని అన్నారు. సమగ్ర దర్యాప్తు కోసం డీజీసీఏ, ఏఏఐబీ బృందాలు ఇప్పటికే పూనే చేరుకున్నాయని చెప్పారు. కాగా తాము ఆపదలో ఉన్నామని తెలియజేసే మేడే కాల్స్ ఏమీ పైలట్ల నుంచి రాలేదని డీసీసీఏ అధికారులు తెలిపారు.

**పలువురి సంతాపం**

అజిత్ పవార్ మృతిపై పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేసి సంతాపాన్ని ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి అజిత్ ఎంతో కృషి చేశారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. ఈ సమయంలో తన ఆలోచనలు ఆయన కుటుంబంతోనే ఉంటాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అట్టడుగు స్థానం నుంచి ఉన్నత స్థానానికి ఎదిగిన ప్రజా నాయకుడిగా అజిత్ పవార్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఉండిపోతారని అన్నారు.

### సాంకేతిక సమస్యలు లేవు

**: వీఎస్ఆర్ వెంచర్స్ వివరణ**

ప్రమాదానికి గురైన విమానంలో సాంకేతిక సమస్యలేవీ తలెత్తలేదని వీఎస్ఆర్ వెంచర్స్ సంస్థ యజమాని వీకే సింగ్ తెలిపారు. విమానాల ఫిట్‌నెస్‌ను ఎప్పటికప్పుడు పరీక్షిస్తామని ఆయన చెప్పారు. విమానాన్ని నడిపిన పైలట్లు అనుభవజ్ఞులని అంటూ ఇన్ కమాండ్‌గా కెప్టెన్ సుమిత్ కపూర్‌కు 16 వేల గంటలు, కో పైలట్ కెప్టెన్ శాంభవి పాఠక్‌కు 1500 గంటల అనుభవం ఉన్నదని వివరించారు.

**'మీ విశ్వసనీయ ప్రభుత్వం' : అజిత్ చివరి మాటలు**

ప్రమాదానికి గురవడానికి ముందు చివరిసారిగా అజిత్ పవార్ సామాజిక మాధ్యమంలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను ఆయన ఆ పోస్టులో వివరించారు. 'మీ విశ్వసనీయ ప్రభుత్వం' పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు.

### కుట్ర లేదు : శరద్ పవార్

అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం కేవలం ఒక ప్రమాదమేనని, అందులో ఎలాంటి కుట్ర లేదని, ఈ ఘటనను రాజకీయాల్లోకి లాగవద్దని ఎన్‌సిపినేత శరద్ పవార్ స్పష్టం చేశారు. ఆయన మృతి మహారాష్ట్రకు పెద్ద షాక్ అని వ్యాఖ్యానించారు.

మృతుల కుటుంబాలకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలు పార్టీల నేతలు అజిత్ పవార్ మృతికి సంతాపం తెలియజేశారు. ప్రమాద ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి షిండే, పలువురు రాష్ట్ర నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై విచారణ జరుపుతామని ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తెలిపారు.

## గ్రూప్ 2 ఉద్యోగాలకు ఎంపికైన చిప్పగిరి మండల పంచాయతీ కార్యదర్శులు





**చిప్పగిరి, జనవరి, 28,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలంలో గ్రామపంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు బుధవారం పదోన్నతులు ఎంపికయ్యారు, చిప్పగిరి మండలం ఏరూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నరేంద్ర ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ విడుదల చేసిన గ్రూప్–2 ఫలితాల్లో ఎక్సైంజ్ ఎస్సైగా ఉద్యోగానికి ఎంపికయ్యారు, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ విడుదల చేసిన గ్రూప్–2 ఫలితాల్లో సుధీర్ కుమార్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగానికి ఎంపికయ్యారు ఉన్నతి అధికారులు, తోటి ఉద్యోగస్తులు, వీరిద్దరికి శుభాకాంక్షలు తెలిపారు.

## తల్లి తండ్రులను కోల్పోయిన ఇద్దరు ఆడ పిల్లలకు ఆర్థిక సహాయం



**గుత్తి జనవరి 28( రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి మండలం, పూలకుంట గ్రామానికి చెందిన మీనాక్షి గోపాల్ అనారోగ్యం గురై ఇరువురు మృతి చెందడం జరిగినది వారికి ఇద్దరూ సంతానం మనీషా, యశోద అనే ఇద్దరు ఆడ పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి కష్టసాధ్యమైన పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని విషయం తెలుసుకొని,గుత్తి మండలం, తురకపల్లి గ్రామానికి చెందిన కె. విజయ్ భరత్ రెడ్డి , మానవత్వం చాటుకుని ఆ కుటుంబానికి రూ.10,000/– ఆర్థిక సహాయాన్నిపూలకుంట గ్రామ సర్పంచ్ రాజశేఖర్ సమక్షంలో అందజేయడం జరిగింది.అదేవిధంగా, తురకపల్లి గ్రామానికి చెందినస్టోర్ డీలర్లు పి. జైపాల్ రెడ్డి మరియు ఎన్. లక్ష్మీనారాయణ ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగినది వారు మాట్లాడుతూ ఇద్దరు చిన్నారుల తల్లి తండ్రులను కోల్పోవడం ఎంతో బాధాకర విషయమని ఇలాంటి పరిస్థితి ఏ చిన్న పిల్లలకు రాకూడదని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తురకపల్లి బి. నాగిరెడ్డి , హనుమంత్ రెడ్డి,బోయ శంకర్, మహేష్ కుమార్ యానిమేటర్ జయరాముడు, లక్ష్మీనారాయణ స్టోర్ డీలర్పూలకుంట గ్రామ సర్పంచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డులు పొందిన పలువురు ప్రభుత్వ అధికారులకు సన్మానం

**గుత్తి జనవరి 28( రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తి 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డులు పొందిన పలువురు గుత్తి మండల ప్రభుత్వ అధికారులకు అయినట్టి గుత్తి రక్షణ శాఖ ఎస్సై సురేష్ బాబు డాక్టర్ ఎల్లప్ప, విద్యుత్ శాఖ డి ఈ పద్మనాభం పిల్లే ఏఈ మధుసూదన్, రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ బాబు ఆచారి, విఆర్వో సురేంద్ర బాబు బిజెపి గుత్తి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు గుత్తి తహసీల్దార్ పుణ్యవతి, ఉప తాహసిల్దార్ సూర్యనారాయణ సీఐ రామారావు ఉన్నత అధికారుల సమక్షంలో అందర్నీ విడివిడిగా వారి వారి శాఖల నందు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి గుత్తి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కందుల హేమలత నాగభూషణం చంద్ర సాయి చాంద్ పాల్గొన్నారు

## గ్రామ అభివృద్దే నాలక్ష్యం

### -నాపై చేసిన ఆరోపణలన్ని అసత్యం - పంచాయతీ సెక్రెటరీ రత్నం

**ఎమ్మిగనూరు, జనవరి,28,(రిపబ్లిక్ న్యూస్):**



మండల పరిధిలోని పెసలదిన్నె గాలదిన్నె గ్రామాల్లో తగినీరు పారిశుద్ధం సమస్యలు ఉన్నాయని ఎవరు తనను అడగలేదని తనపై ఆర్ యు ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు యస్ రఘునాథ్ తప్పుడు ప్రచారాలు చేశారని ,పంచాయతీ కార్యదర్శి రత్నం బుధవారం మీడియా సమావేశంలో తెలియజేశారు. అయితే ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధపరులు చేపడుతున్నామని, అవసరమైతే గ్రామానికి వచ్చి పరిశీలించవచ్చు అన్నారు. గ్రామంలో పారిశుద్ధ పనులు చేసేందుకు గ్రీన్ అంబాసిడర్లు సైతం ముందుకు రాకపోయినప్పటికీ తామే ప్రత్యేక చొరవ తీసుకొని పారిశుద్ధ పనులను చేపడుతున్నామన్నారు. ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లామని అయినప్పటికీ పెసలలదిన్నె, గార్లదిన్నె రెండు గ్రామాలకు గాను ఒక్కరే గ్రీన్ అంబాసిడర్ ఉన్నా కూడా తన ద్వారానే అన్ని పనులను చేయిస్తూ గ్రామాన్ని పారిశుద్ధ్యంగానే ఉంచడం జరుగుతుంది. అయినప్పటికీ ప్రత్యేక శ్రద్ధతో 2 గ్రామాల్లో పారిశుద్ధ పనులతో పాటు తాగునీటి సరఫరాను సక్రమంగా చేయిస్తున్నామన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు అన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రైతుల భూములకు భరోసా

**పవిత్రమైన తిరుమల లడ్డూవపైనా దుస్ప్రచారమే**
**సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ క్లీన్‌చిట్**
**దీనిపై పచ్చ మీడియా నోరు మెదపడం లేదు**
**బాబు హిందువు సీఎం కుర్చీలో కూర్చునే అర్హత ఉందా**
**చంద్రబాబు హిందుజాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**రాజధాని భూముల్లో 14 లక్షల కోట్లు దోపిడీకి తెర**
**రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ధ్వజం**



**అనంతపురం ప్రతినిధి, జనవరి 28,( రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు మాయ చేస్తున్నారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం అనంతపురంలోని వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అమరావతి పూర్తి చేసి ఉంటే ప్రభుత్వానికి రూ. 5 లక్షల కోట్లు ఆదాయం వచ్చిందేది అని చంద్రబాబు అంటున్నాడన్నారు. ఆయన తొలిసారి సీఎం అయినప్పుడు రాజధాని నిర్మాణానికి భూముల సేకరణకు రూ. 20 వేల కోట్లు, రోడ్ల నిర్మాణానికి రూ. 50 వేల కోట్లు కలిపి మొత్తం రూ. 70 వేల కోట్లు ప్రభుత్వం పెట్టుబడి పెట్టింటే ఈరోజు రూ.14 లక్షల కోట్లు ఆదాయం వచ్చేదన్నారు. ఎందుకంటే చంద్రబాబు అమరావతిలో ఎకరాకు 2800 గజాలు వస్తాయని, ఒక్కో గజం లక్ష రూపాయలు పోతుందని చెబుతున్నాడని, ఈ లెక్కన ఎకరానికి రూ.28 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. మొత్తం 50 వేల ఎకరాలకు 14 లక్షల కోట్లు ఆదాయం వచ్చిందేది కాదా? ల్యాండ్ పూలింగ్‌తో ప్రభుత్వానికి ఆదాయం రాకుండా 28 గ్రామాల్లో భూస్వాములు, భూములు కొనుగోలు చేసిన చంద్రబాబు, ఆయన బంధువులకు మాత్రమే ఆదాయం వచ్చేలా చూసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.అమరావతి ల్యాండ్ పూలింగ్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాలకు రూ. 14 లక్షల కోట్లు నష్టం వాటిల్లిందని,రాజధానికి ఏరోజూ వ్యతిరేకం కాదని స్పష్టం కూడా చేశారు.

**జగన్ ని దించడానికి అస్త్రంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్**

జగన్‌మోహన్‌రెడ్డిని గద్దె దించడానికి తెలుగుదేశం పార్టీకి ప్రధాన అస్త్రంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పని చేసిందన్నారు. ఈ యాక్ట్‌లో వైఎస్ జగన్ కొత్తగా తీసుకొచ్చిందేమీ లేదు కానీ 201924 మధ్య కేంద్ర ప్రభుత్వం 29 జిల్లాల్లోనూ అమలు చేస్తూ వచ్చిందన్నారు. ఈ యాక్ట్ అమలైతే రైతుల భూములకు పూర్తిగా భరోసా ఉంటుందని, ఇందులో భాగంగా సమగ్ర భూసర్వే జరిగింది. దీన్ని బాగా అమలు చేసినందుకు రాష్ట్రానికి దాదాపు రూ. 400 కోట్లు మంజూరైంది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీన్ని కొనసాగించిందని అప్పల్లో ప్రకటించిన రూ. 400 కోట్లు ఇన్సింటెవ్ ఇప్పుడు ఇచ్చిందన్నారు.

**సీబీఐ తిరుపతి లడ్డూపై క్లీన్‌చిట్ ఇచ్చింది**

పవిత్రమైన తిరుమల లడ్డూపై దుస్ప్రచారం చేశారని మండి పడ్డారు. అందులో భాగంగా చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్6 పథకాలు అమలు చేయలేదని, మేనిఫెస్టో మాఫీ చేశారని, కంరెటు బిల్లులు ఇబ్బడిముబ్బడిగా పెంచేశారని విమర్శలు వచ్చి ప్రజా వ్యతిరేకత వస్తున్న సమయంలో డైవర్షన్ పాలిటిక్స్ చేశారన్నారు. ఇందులో భాగంగానే తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందనే అరోపణలు తెరపైకి చంద్రబాబు నేరుగా వైఎస్ జగన్ ఉద్దేశించి ఆరోపణలు చేశారన్నారు. ఉప ముఖ్యమంత్రి అయితే పవన్‌కళ్యాణ్ వ్యక్తిత్వ హరణానికి దిగారన్నారు. రాజకీయం చేయొద్దంటూ సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు విచారణ చేసిన సీబీఐ తిరుపతి లడ్డూపై క్లీన్‌చిట్ ఇచ్చింది. దీనిపై పచ్చమీడియా నోరు మెదపడం లేదు. నిజంగా చంద్రబాబు హిందువు అయితే ఒక నిముషమైన సీఎం కుర్చీలో కూర్చునే అర్హత ఉందా?. బీజేపీ, ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్ వారు స్పందించాలి. చంద్రబాబు హిందుజాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి జాతికి అంకితం**

రాయలసీమ కోసం లక్ష కోట్లతో గోదావరిపనకచర్ల ప్రాజెక్ట్ నిర్మిస్తామని చెప్పారు. శ్రీశైలం డ్యాంలో నిలువ ఉన్న నీటిని తెలంగాణ రాష్ట్రాన్ని వాడుకోనిస్తామని చంద్రబాబు, మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. గోదావరి నుంచి నాగార్జునసాగర్ రైట్ కెనాల్ ద్వారా సోమశిల ప్రాజెక్ట్‌కు నీళ్లిచ్చేందుకు డీపీఆర్ సిద్ధం చేసి 2019లో చంద్రబాబు పనులు ప్రారంభించారు. గుండ్రేవుల ప్రాజెక్ట్‌కు కూడా అప్పుడే డీపీఆర్ చేసినా పనులు ప్రారంభించలేదు. ఎందుకంటే గుండ్రేవుల ప్రాజెక్ట్ ద్వారా లబ్ధి పొందేది రాయలసీమ వాసులు కాబట్టి. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమలో అప్పటికే నిర్మాణంలో ఉన్న ఎస్ఆర్‌బీసీ, కేసీ కెనాల్, తెలుగుగంగ, హంద్రినీవా, గాలేరునగరి, తుంగభద్ర హైలెవల్, లోలెవల్ కెనాల్ ప్రాజెక్ట్‌తో పాటు ప్రతిపాదనల్లో ఉన్న మరిన్ని ప్రాజెక్ట్‌లను టేకప్ చేశామన్నారు. 40 వేల కోట్లు ఖర్చు చేసే పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ ప్రాజెక్ట్‌లన్నింటికీ నీటిని తీసుకురావాలంటే తెలంగాణకు చెందిన పాలమూరు రంగారెడ్డి, దిండి ప్రాజెక్ట్‌లకు శ్రీశైలం డ్యాంలో 800 అడుగుల వరకు నీరు రానీయకుండా తోడేసే పరిస్థితి ఉండేది. ఈ పరిస్థితుల్లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేశాం. వైఎస్ రాజశేఖరెడ్డి తీసుకొచ్చిన వెలిగొండ ప్రాజెక్ట్‌ను కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పూర్తి చేసి జాతికి అంకితం చేశారు. చంద్రబాబు మాత్రం తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలకు చేలు చేసేలా చర్యలు తీసుకుంటూ రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం చేశాడన్నారు.

## నగరడోన గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు

**చిప్పగిరి, జనవరి, 28,( పబ్లిక్ న్యూస్)**




చిప్పగిరి మండలం, నగరడోన గ్రామంలో బుధవారం బస్సు ఆరోగ్య శిబిరం ఏడి డాక్టర్ ధనుంజయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఏడీ మాట్లాడుతూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాల లో ఉచిత పశు వైద్య సేవలు, పశు వులకు, జీవాలకు నట్టల నివారణ, మందులు త్రాపించడం, ఎదకు రాని, చూలు కట్టని పశువులకు పరీక్షల నిర్వహించి శాస్త్రీయ సూచనలు అందించడం, గర్భ కోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించడం, ఎదలో ఉన్న పశువులను గుర్తించి కృత్రిమ గర్భ ధారణ సేవలు అందించడం, పాశుపోష కులకు మరియు జీవాల పెంపక దారులకు శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం, పశు గ్రాస అవసరాలను తీర్చడానికి మరియు పశు గ్రాసాల సాగులో స్వయం సంవృద్ధి సాధించడానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక నిధుల అనుసంధానంతో నూరు శాతం రాయితీపై ప్రతి గ్రామంలో బహు వార్షిక పశు గ్రాసాల సాగుకు ప్రోత్సహించడం, ఏదైనా పశువు ప్రమాదవశాత్తు మరణించిన ఎడల పశు పోషకులు ఆర్థికంగా నష్టపోకుండా ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పశు బీమా పథకాన్ని అమలు చేయడం, 15% వృద్ధి రేటు సాధించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 20047 ఆశయాలకు అనుగుణంగా పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపుదల ,వ్యాధుల నియంత్రణ, శాస్త్రీయ పశు యాజమాన్యం, గోకులాలు, వీర్య నాలికలు పంపిణీ, పిండ మార్పిడి ప్రక్రియ, పశు బీమ, సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలు, పసు కిసాన్,క్రెడిట్ కార్డులు, మరియు రాయితీపై గడ్డి కత్తిరించు యంత్రాలు, పశు గ్రాస విత్తనాలు, రాయితీపై దాన పంపిణీ మొదలగు వినూత్న కార్యక్రమాలకు అమలు చేస్తూ, ఈ క్రమంలో పశు సంవర్ధన సేవలు పశు పోషకుల మరింత చేరువ చేయడానికి ఈనెల 31 వరకు అన్ని గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలు కార్యక్రమం ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో వి ఏ ఎస్ డాక్టర్ కృష్ణ నాయక్, ఎంఏవి వి ఏఎస్ డాక్టర్ కిరణ్ మై, జె విఏ కమలమ్మ, ఎల్ ఎస్ ఏ మహేష్ బాబు, వి హెచ్ ఎ శివకుమార్, వి హెచ్ ఎ వెంకట సాయి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ రణభేరికి తరలిరండి

### జనవరి 30న చలో విజయవాడ ఏఐవైఎఫ్ పిలుపు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 28)**



అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 30న విజయవాడలో నిర్వహించనున్న నిరుద్యోగ రణభేరి కార్యక్రమానికి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత తరలిరావాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న పిలుపునిచ్చారు.

బుధవారం కర్నూలు నగరంలోని వివిధ కోచింగ్ సెంటర్లు, స్టడీ హాల్స్‌లో నిరుద్యోగ రణభేరి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2023లో నిర్వహించిన యువ గళం పాదయాత్ర ముగింపు సభలో ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి రెండో జనవరి పూర్తవుతున్నా ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.ఎన్నికలకు ముందు “మాది మాటలు చెప్పే ప్రభుత్వం కాదు, చేతల్లో చూపిస్తాం” అంటూ ‘బాబు షూరిటీ జాబ్ గ్యారంటీ’ నినాదంతో ప్రచారం చేసి, ఉద్యోగాలు ఇవ్వకపోతే నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వండ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ ప్రకటనలు ఇవ్వకుండా, రంగురంగుల ప్రకటనలు, టీవీ ఇంటర్వ్యూలతో లక్షల్లో ఉద్యోగాలు కల్పించామని యువతను మోసం చేస్తోందని ఆరోపించారు.ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జనవరి 30న ‘నిరుద్యోగ రణభేరి చలో విజయవాడ’ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు అఖిల్, చంటి, శ్రీకాంత్, కళాకారు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్2లో విజయం సాధించిన ఆర్ఎస్సై సురేష్ రెడ్డిని అభినందించిన కర్నూలు ఎస్పీ

## పోలీస్ శాఖలో పనిచేస్తూనే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చని నిరూపణ : ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 28)**
పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ పోటీ పరీక్షల్లో విజయాన్ని సాధించడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ అన్నారు. పోలీసు శాఖలో రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ (ఆర్ఎస్సై)గా విధులు నిర్వహిస్తున్న మేడగమ్ సురేష్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్2 పరీక్షల్లో విజయం సాధించి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎంపిక కావడంతో ఆయన బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆర్ఎస్సై సురేష్ రెడ్డిని అభినందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కఠినమైన పోలీసు విధులతో పాటు చదువుకు సమయం కేటాయించి విజయం సాధించడం ప్రశంసనీయమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ కూడా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ఈ విజయం ద్వారా నిరూపితమైందని పేర్కొన్నారు. ఇది ఇతర పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో గ్రూప్1 వంటి ఉన్నత పరీక్షలను కూడా ఇదే పట్టుదలతో సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.
ఆర్ఎస్సై సురేష్ రెడ్డి నేపథ్యంమేడగమ్ సురేష్ రెడ్డి 2015లో పోలీసు శాఖలో ఆర్ఎస్సైగా చేరారు. బి.టెక్ పూర్తి చేసిన ఆయన అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం, బొందలదిన్నె గ్రామానికి చెందినవారు. తల్లిదండ్రులు ఎమ్. వెంకట రామిరెడ్డి, ఎమ్. వెంకట సుబ్బమ్మ వ్యవసాయ కుటుంబానికి చెందిన వారు. 2025 ఫిబ్రవరి 23న నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్2 మెయిన్స్ పరీక్షలో (హాల్ టికెట్ నెం: 112003120) మొత్తం 300 మార్కులకు గాను 230 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించారు.

# రోడ్డు ప్రమాదాలు నివారణే లక్ష్యం

## రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలి - ఎం. విరుపాక్ష రెడ్డి, పి. నాగార్జున రెడ్డి సూచన





**అనంతపురం క్రైమ్, జనవరి 28, (రిపబ్లిక్ న్యూస్):**
వాహనదారులు ప్రయాణాలలో రోడ్డు భద్రత పై ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నిర్వాహకులు ఎం. విరుపాక్ష రెడ్డి, పి. నాగార్జున రెడ్డి సూచించారు. బుధవారం జాతీయ రోడ్ సేఫ్టీ 2026 సందర్భంగా శివ శంకర్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో అనంతపురంలోని ఏ టి ఎస్ రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందులో రమేష్ బాబు, ఆర్టీసీ డెప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ (అనంతపురం & శ్రీ సత్యసాయి జిల్లా), నారాయణ స్వామి, అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్,సాయి కుమార్, సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

**మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదం**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులు తలకు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం, సీట్ బెల్ట్ లేకుండా వాహనాన్ని నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయి అన్నారు. ఈ విషయాలను వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.

**ప్రమాదాల నివారణపై అవగాహన**

ఈ కార్యక్రమంలో గత 30 సంవత్సరాలుగా ఒక్క ప్రమాదం కూడా లేకుండా సేవలందించిన, దీర్ఘ మైలేజ్ కలిగిన సుమారు 20 మంది ఆర్టీసీ డ్రైవర్లను సత్కరించారు. వారు తమ అనుభవాలను పంచుకొని రహదారి భద్రత, నియమాల పాటింపు, బాధ్యతాయుత డ్రైవింగ్‌పై ఇతర డ్రైవర్లకు ప్రేరణనిచ్చారు. సమావేశంలో అన్ని వాహన యజమానులు, డ్రైవర్లకు రహదారి నియమాలు, సురక్షిత డ్రైవింగ్, ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.

# గుర్తుతెలియని శవానికి అంత్యక్రియలు

## -పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మానవతావాదులు







**ఎమ్మిగనూరు, జనవరి, 28,(రిపబ్లిక్ న్యూస్)**
పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ రాష్ట్ర గౌరవ సలహాదారులు డా,కామళె గణేష్,ఎంకోబు సామాజిక సేవకులు, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న మహారాజ్, ఎమ్మిగనూరు టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరి కోట షాలేమ్ తెలుగుదేశం పార్టీ నాయకులు టౌన్ బ్యాంక్ డైరెక్టర్, రూరల్ పోలీస్ సిబ్బంది గుర్తుతెలియని మగ శవానికి ఎమ్మిగనూరు టౌన్ గోనెగండ్ల బైపాస్ బీసీ స్మశాన వాటికలో నేడు అంత్యక్రియలు నిర్వహించారు
కె. శ్రీనివాసులు రూరల్ ఎస్సై, సింగనేటి నరసన్న మహారాజ్ కు అందించిన సమాచారం మేరకు 27/01/2026వ తేదీ మధ్యాహ్నం గుడేకల్ చెరువు నందు ఒక గుర్తు తెలియని మగశవము పడి ఉండునని రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులు గారికి సమాచారం రాగా తన సిబ్బందితోపాటు వెళ్లి చెరువులో ఉన్న కుళ్ళిన శవమును తీసుకొని వచ్చి ఎమ్మిగనూరు గవర్నమెంట్ మార్చురి రూమ్ నందు ఉంచి కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ తో పోస్టుమార్టం జరిపించి పోస్టుమార్టర్ అనంతరం దహన సంస్కారాల నిమిత్తము పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి సమాచారం ఇవ్వగా కమిటీ సభ్యులు ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు యం.మహానంది, కదిరికోట సుందర రాజు ఎమ్మిగనూర్ టౌన్ ప్రధాన కార్యదర్శి,రాజు పోస్టుమార్టం పూర్తయిన తర్వాత పోలీసులు మానవతావాదులు గోనెగండ్ల బైపాస్ బీసీ స్మశానవాటికలో శవానికి పూలమాలలు వేసి మట్టి కార్యక్రమాన్ని పూర్తి చేశారు

# సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న దుష్ప్రచారంపై ఎస్పీ కి ఫిర్యాదు

## టీడీపీ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు

### చర్యలు తీసుకోవాలని కోరిన టీడీపీ నాయకులు

### అలజడులు సృష్టించాలని చూస్తే ఊరుకోమన్న టీడీపీ నేతలు



**అనంతపురం క్రైమ్, జనవరి 28, ( రిపబ్లిక్ న్యూస్ ):**
అనంతపురంలో తెలుగుదేశం పార్టీపై గత కొన్ని రోజులుగా జరుగుతున్న దుష్ప్రచారం మీద టీడీపీ నేతలు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇటీవల అనంతపురంలో ఏదో జరుగుతోందన్న భయాన్ని ప్రజల్లో కల్గించడమే కాకుండా తెలుగుదేశం పార్టీపై అవాస్తవాలు, అసత్య ఆరోపణలు, సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం జరుగుతున్న వైనం గురించి టీడీపీ నేతలు జిల్లా ఎస్పీ జగదీష్ ను కలిసి వివరించారు. కొందరు వ్యక్తులు కావాలనే సామాజిక మాధ్యమాలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ తదితర వాటి ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారననారు. కరపత్రాలు, వీడియోలు, మీడియా కథనాల ద్వారా ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపుతున్నారన్నారు. వీటి వలన ప్రజల్లో అనవసరమైన భయాందోళన నెలకొనడమే కాకుండా, నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఏర్పడుతోందన్నారు. రానున్న రోజుల్లో జరగనున్న తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు ఆటంకం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలుస్తోందన్నారు. అందుకే ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. అనంతపురంలో శాంతిభద్రతలు కాపాడే విధంగా, భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. ఇటీవల జరిగిన కొన్ని తప్పుడు ప్రచారాలకు సంబంధించిన కథనాలు, కరపత్రాలు, సోషల్ మీడియా పోస్టులను ఎస్పీకి అందజేశారు. వీటిన్నింటినీ పరిశీలించిన జిల్లా ఎస్పీ జగదీష్ కచ్చితంగా ఇలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ కొందరు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీ మీద కుట్రలు చేస్తున్నారన్నారు. దీని వలన ప్రజల్లో కూడా భయాందోళనలు రేపుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటివి చేస్తున్నారన్నారు. కచ్చితంగా వీటిని చట్టపరంగా చర్యలు ఎదుర్కొంటారని హెచ్చరించారు.

# ఎమ్మిగనూరు జిల్లా అని ప్రకటించేంతవరకు ఉద్యమం ఆపేది లేదు -జేఏసీ

## - ఎమ్మిగనూరులో 25వ రోజు కొనసాగిన దీక్షలు




**ఎమ్మిగనూరు, జనవరి, 28,(రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంగా ప్రకటించేంతవరకు ఉద్యమం ఆపేది లేదని జేఏసీ నాయకులు తెలిపారు. పశ్చిమ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం కరువుకు నిలయమైన ఈ ఐదు నియోజకవర్గాలలో జిల్లాకు అన్ని అర్హతలు కలిగిన నియోజకవర్గం ఎమ్మిగనూరు అని జేఏసీ నాయకులు తెలిపారు. ఆదోని నియోజకవర్గం రెండు మండలాలతో కూటమి ప్రభుత్వం సరిపెట్టడం మంచిది కాదని మరి ఎమ్మిగనూరుకు అన్ని అర్హతలు ఉన్నా ప్రభుత్వం నోరు మెదపడం లేదని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం ఇక్కడ ఉన్నటువంటి భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేయించి పశ్చిమ ప్రాంతం ఎ నియోజకవర్గం జిల్లా చేసిన ఈ ఐదు నియోజకవర్గాల అభివృద్ధి జరుగుతాయని జేఏసీ నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం ముఖ్యంగా జిల్లా ప్రకటనతో పాటు ఆర్డీఎస్ మరియు వేదవతి ప్రాజెక్టులను పూర్తిచేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాము రాజేష్ చిన్ని ప్రసాద్ రంగయ్య నాని రాజోలప్ప కేతయ్య లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ఖబరస్తాన్ లో సౌకర్యాలు కల్పించాలి





**ఎమ్మిగనూరు, జనవరి, 28,(రిపబ్లిక్ న్యూస్):**
స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ముస్లిం సోదరులు జరుపుకునే షబే - బరాత్ (పెద్ద రాత్రి) సందర్భంగా ఎమ్మిగనూరు ఖబరస్తాన్ కు ఎక్కువ సంఖ్యలో వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికు ఎమ్మిగనూరు జామియా మసీదు ప్రెసిడెంట్ షాబీర్, టిడిపి పట్టణ మైనార్టీ నాయకులు హుస్సేన్ పీరా, తురేగల్ నజీర్ ఆహమ్మద్ లు విన్నవించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీ జరుపుకునే ఈ పండుగను ముస్లిం సోదరులు పట్టణంలోని అన్ని మసీదులకు సంబంధించిన వారు నమాజ్ అనంతరం ఖబరస్తాన్ కు రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు వస్తుంటారని, అక్కడ విద్యుత్ సౌకర్యాలతో పాటు తాగునీటి వసతి, బందోబస్తు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు సలీం, గట్టు రఫీక్, అల్లవుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఐఐసీలో భూముల కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇచ్చే ఆదుకోవాలి

## లేదా వారి పేర్లతో ఆన్లైన్లో నమోదు చేయాలి

## ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్.



**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 28, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలంలో పూడి చర్ల, మీది వేముల, కొమరోలు , గుట్టపాడు తదితర గ్రామాలలో పేద రైతులు అనేక సంవత్సరాలుగా జీవనం పొందుతూ సాగు చేసుకుంటూ పట్టా పొంది అన్ని ఉన్నప్పటికీ రైతులకు తెలియకుండా తీసుకొని ఏపీఐఐసీకి స్వాధీన పరచడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఈరోజు పూ డిచర్ల ,మీది వేముల రైతు సంఘం ప్రతినిధి బృందం పర్యటించింది బృందంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణతోపాటు రైతు నాయకులు దస్తగిరి ,మల్లి రామనాయుడు, కృష్ణుడు అయ్యన్న, ఎల్లయ్య తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల భూములు కోల్పోయిన రైతులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న మా భూములను ప్రభుత్వము గుంజుకుని మాకు అన్యాయం చేసిందని మాకు ఏమాత్రం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదని ప్రస్తుతం మాభూమి వివరాలు ఆన్లైన్లో కూడా లేవని దీనివల్ల మాకు ప్రభుత్వం నుండి వచ్చు పంట నష్టపరిహారము, ఎరువులు పురుగు మందులు ఏమాత్రం కూడా లభించడం లేదని బృందం దృష్టికి తీసుకువస్తూ వాపోయారు అని రైతు సంఘం నాయకులు తెలిపారు ఇప్పటికైనా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారమైన ఇవ్వాలి లేదా వారి భూములను ఆన్లైన్లోనైనా చేర్చాలని లేనిపక్షంలో దశల వారి ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888
గురువారం 29 జనవరి 2026

# కర్నూలు ఎంపీపై వాల్మీకి సోదరులు ఆరోపణలు చేయడం సరికాదు

### బీసీ సంఘాల నాయకులు



**కర్నూలు ప్రతినిధి, జనవరి 28, (రిపబ్లిక్ న్యూస్)**బుధవారం రోజు,కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పై వాల్మీకి సోదరులు ఆరోపణలు చేయడం సరికాదని బీసీ సంఘాల నాయకులు తెలిపారు.నగరంలోని ఎంపీ నాగరాజు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశలో వారు మాట్లాడుతూ రెండు కుటుంబాల మధ్య చోటుచేసుకున్న సమస్యను ఎంపీ నాగరాజు కి ఆపాదించడం సరికాదన్నారు. బీసీలందరు కలసి కర్నూలు ఎంపిగా బస్తిపాటి నాగరాజు ని ఎన్నుకున్నారన్నారు. కులమతాలకు అతీతంగా అందరి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎంపీ నాగరాజు పై విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని పార్లమెంట్ లో ఎంపీ నాగరాజు మాట్లాడారాని, ఆ విషయాన్ని వాల్మీకి సోదరులు గుర్తించుకోవాలన్నారు. బీసీలందరు ఐక్యమత్యంగా ఉండాలని కోరుకునే వ్యక్తి ఎంపీ నాగరాజు అని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాంబాబు,రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ , వాల్మీకి సంఘం నాయకులు పి.కోటకొండ రామాంజనేయులు, బోయ హుస్సేనయ్య , మరియు బీ.సీ సంఘం నాయకులు పాల్గొన్నారు

# అనిల్ తలుపుతట్టిన అదృష్టం

### గ్రూప్-2 విజేతగా జెడ్పీ అనిల్ కుమార్

### మూడో ప్రయత్నంలో ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపిక -జెడ్పీ చైర్ పర్సన్ వద్ద సీసీగా పని చేస్తున్న అనిల్

**అనంతపురం జిల్లా పరిషత్, జనవరి 28,( రిపబ్లిక్ న్యూస్ ):**
అనంతపురం జిల్లా పరిషత్ లో సాధారణ ఉద్యోగిగా ఉంటూ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ వద్ద క్యాంప్ క్లర్క్(సీసీ)గా పని చేస్తున్న ఎం. అనిల్ కుమార్ కు ఆదృష్టం తలుపుతట్టింది. ఆయన గ్రూప్-2 విజేతగా నిలిచారు. మంగళవారం అర్ధరాత్రి విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో అనిల్ కుమార్ ఎక్సైజ్ ఎస్ఐగా విజయం సాధించారు.

**కుటుంబ నేపథ్యం**

కణేకల్లు మండలం బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన నాగభూషణం, జయలక్ష్మమ్మ దంపతుల కుమారుడు అనిల్ కుమార్. ఆరు నుంచి పదో తరగతి వరకు నల్లమాడలో చదువుకున్నారు. తండ్రి ముదిగుబ్బ జెడ్పీహెచ్ఎస్ లో తెలుగు పండిట్ గా పని చేస్తూ 2005లో అకాల మరణం చెందారు. 2007 డిసెంబర్ లో కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగంలో చేరిన అనిల్ కుమార్ రామగిరి, రొద్దం ఎంపీడీఓ కార్యాలయాల్లో పని చేశారు. ఆ తరువాత పీఆర్ అనంతపురం, ధర్మవరం సబ్ డివిజన్లలో పని చేశారు. 18 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నారు. ఆయనకు



భార్య ఉషా పద్మజ (గృహిణి), బీటెక్ ఫస్టియర్ చదివే కీర్తిప్రియ, తొమ్మిదో తరగతి చదివే హాసిని పిల్లలు ఉన్నారు.

**గ్రూప్-2 సాధించాలన్న పట్టుదలతో**

అనిల్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నా.. చేసే ఉద్యోగంతో ఆయన సంతృప్తి చెందలేదు. గ్రూప్-1 సాధించాలని పట్టుదలతో ఉన్న ఆయన కనీసం గ్రూప్-2 అయినా సాధించి తీరాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉద్యోగానికి సెలవు పెట్టేసి రోజుకు 18 గంటల పాటు చదివారు. చివరకు విజేతగా నిలిచి ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలిచారు.

**శభాష్.. అనిల్ కుమార్**

**జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ప్రశంసలు**

విధి నిర్వహణలో నీతి, నిజాయతీ, నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన సాధారణ ఉద్యోగి అయిన అనిల్ కుమార్ గ్రూప్-2కు సిద్ధమవుతున్నట్లు తెలపగానే సంతోషించా. పోస్ట్ కొట్టి తిరిగి రావాలని చెప్పా. ఇచ్చిన మాట ప్రకారం.. గ్రూప్-2 విజేతగా నిలచి, ఎక్సైజ్ ఎస్ఐగా విజయం సాధించడం గర్వంగా ఉంది. భవిష్యత్ లో ఆయన మరింత ఉన్నత పదవులు అధిష్టించాలని కోరుకుంటున్నట్లు జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. జెడ్పీ ఉద్యోగులు కూడా అనిల్ కుమార్ ను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# కుష్టు వ్యాధిపై సంపూర్ణంగా అవగాహన కల్పించాలి

### ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్



**అనంతపురం కలెక్టరేట్, జనవరి 28,(రిపబ్లిక్ న్యూస్):**
కుష్టు వ్యాధిపై సంపూర్ణంగా అవగాహన కల్పించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా (జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా) జనవరి 30 తేదీబినుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టు వ్యాధిపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించడం కోసం "స్పర్శ" కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా రూపొందించిన కుష్టు వ్యాధికి సంబంధించిన కరపత్రాలను, ఫ్లెక్సీలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

**ప్రజలందరికీ కుష్టి వ్యాధిపై సంపూర్ణ అవగాహన**

ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బందితోపాటు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లాలోని పాఠశాలల్లో, మహిళా సంఘాలలో, గ్రామ, వార్డు సచివాలయంలలో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్య సమన్వయం చేసుకొని ప్రజలందరికీ కుష్టి వ్యాధిపై సంపూర్ణంగా అవగాహన కల్పించాలన్నారు. తద్వారా కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని ఆదేశించారు.

**కుష్టి వ్యాధి నిర్మూలనే ధ్యేయం**

ఈ సందర్భంగా జిల్లా కుష్టు, హెచ్ఐవి ఎయిడ్స్ టీవీ అధికారి డా.జయలక్ష్మి మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 30 తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు 15 రోజులు పాటు కుష్టి వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఇందులో భాగంగానే ప్రజల అవగాహన కోసం కరపత్రాలను ఫ్లెక్సీలను ముద్రించి విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 15 రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ముందుండి అన్ని అనుబంధ శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలందరికీ కుష్టు వ్యాధిపై అవగాహన పెంచడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కుష్టు వ్యాధి కేసులు తగ్గుముఖం పట్టాయని, కుష్టు వ్యాధికి పూర్తి ఉచితంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్ధారణ, చికిత్స చేయడం జరుగుతుందని, కుష్టు వ్యాధి ఏ దశలోనైనా నయమవుతుందని, భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇది ఒక సాధారణ వ్యాధి అని, సంవత్సర కాలం పాటు మల్టీ డ్రగ్ తెరిపి మందులు తీసుకున్నచో పూర్తిగా నయమవుతుందని తెలిపారు. స్పర్శ లేని మచ్చలు, శరీరంపై ఉన్నచో ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకున్నట్లయితే ఎలాంటి అంగవైకల్యం సంభవించదని తెలియజేశారు.

**వివిధ శాఖల అధికారులు, సిబ్బంది**

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా.పాల్ సెల్వరాజ్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున్ రెడ్డి, పారామెడికల్ అధికారి నాగన్న, స్టాటిస్టికల్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, డిటిసి వీర్రాజు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అశోక్ నగర్ విద్యుత్ స్తంభం ప్రమాదంపై కఠిన చర్యలు

### కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు

### ఏఈ, వార్డు అమెనిటీస్ సెక్రటరీపై ఛార్జెస్ ఫ్రేమ్ -జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 28)**
కర్నూలు నగరం అశోక్ నగర్‌లో విద్యుత్ స్తంభం కూలిపోయిన ఘటనపై జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం చోటుచేసుకుందని పేర్కొన్న కలెక్టర్, సంబంధిత కాంట్రాక్టర్‌తో పాటు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మంగళవారం ఉదయం అశోక్ నగర్‌లో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభం అకస్మాత్తుగా కూలిపోవడంతో ఒక బాలుడు ప్రమాదం నుంచి స్వల్ప తేడాతో తప్పించుకున్నాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కలెక్టర్ వెంటనే స్పందించి అడిషనల్ కమిషనర్‌ను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆదేశాల మేరకు సంబంధిత కాంట్రాక్టర్‌పై కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. అదేవిధంగా కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్ చేయడానికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు.కార్పొరేషన్‌కు చెందిన సంబంధిత ఏఈతో పాటు వార్డు అమెనిటీస్ సెక్రటరీపై ఛార్జెస్ ఫ్రేమ్ చేయాలని కూడా ఆదేశించారు.ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కమిషనర్‌ను కలెక్టర్ డా.ఏ.సిరి స్పష్టం చేశారు.

# వెనకబడిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి

### - ఐసిడిఎస్ పీడీ లీలావతి దేవి



**బండి ఆత్మకూరు, జనవరి 28,( రిపబ్లిక్ న్యూస్) :-**
పదో తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి,ఐసిడిఎస్ పీడీ లీలావతి దేవి సూచించారు. బుధవారం ఆమె స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో కలిసి మాట్లాడారు. త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు దృష్టిలో ఉంచుకొని మెరుగైన విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా, అర్థవంతంగా చదవాలని వివరించారు. ఏఏ సబ్జెక్టులలో ఎంతమంది విద్యార్థులు వెనకబడి ఉన్నారనీ సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు ప్రశ్నలు వేసి వారి నుంచి జవాబులు రాబట్టారు. తర్వాత విద్యార్థుల వెనుకబాటుకు గల కారణాలను వారినే అడిగి తెలుసుకున్నారు. ఈ ఐసిడిఎస్ పిడి విద్యార్థులకు పదో తరగతి పరీక్షలకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. ఉన్న 48 రోజుల సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పాటించవలసిన మెలకువలు నేర్పించారు. పరీక్షలకు ఉన్న గడువును దృష్టిలో ఉంచుకొని ఒక ప్రణాళికా బద్ధంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె వెంట ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల పూర్తి డిజిటలైజేషన్‌కు శ్రీకారం

### పేపర్‌లెస్ విధానంలో 'ఎన్ఐసి నెక్స్ట్ జెన్ ఈహాస్పిటల్' అమలు కర్నూలులో వైద్య సిబ్బందికి శిక్షణ









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 28)**
ఇక నుండి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అందించే అన్ని రకాల వైద్య సేవలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి జే. విజయలక్ష్మి తెలిపారు.బుధవారం కర్నూల్ మెడికల్ కాలేజీ న్యూ లెక్చరర్ గ్యాలరీలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నీషియన్లకు యెన్ఐసి నెక్స్ట్ జెన్ ఈహాస్పిటల్ వ్యవస్థపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఐసి టెక్నికల్ టీమ్ డైరెక్టర్ జే. విజయలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ (ఐటీ) జి. అల్లెన్ ప్రమోద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇటీవల రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ, వైస్ ఛాన్సలర్, డీఎంఈతో పాటు వివిధ ఆరోగ్య విభాగాల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ వైద్య సేవలను పూర్తిగా పేపర్‌లెస్ విధానంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు విజయలక్ష్మి తెలిపారు. రోగుల ఆరోగ్య వివరాలు, వైద్య సేవలు, సదుపాయాలను సమగ్రంగా డిజిటలైజ్ చేయడం ద్వారా సేవల్లో పారదర్శకత, వేగం పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, అడిషనల్ డీఎంఈ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఓపీ కౌంటర్ వద్ద ఆభా యాప్ డౌన్లోడ్ చేసుకుని ఓపీ పొందే విధానాన్ని టీవీ స్క్రీన్లు, సోషల్ మీడియా, సైన్‌బోర్డుల ద్వారా స్పష్టంగా వివరిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఈ, కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, నెక్స్ట్ జెన్ ఈహాస్పిటల్ నోడల్ ఆఫీసర్ శివబాల, క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్, రీజినల్ ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే సక్రమంగా చేపట్టాలి



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 25 రిపబ్లిక్ న్యూస్**
భూముల రిసర్వేఋ సక్రమంగా చేపట్టాలని తహసిల్దార్ పార్వతి అన్నారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో విఆర్వోలు సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం రీసర్గను ప్రతిష్టాత్మకంగా తీసుకునిందని రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకుని లక్ష్యాలను అధిగమించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలన్నారు ఆర్ ఓ ఆర్ లు ముటేషన్లు నిర్వహించేటప్పుడు ఆయా రైతులకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తర్వాత చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పంచాయతీల వారీగా రి సర్వే పై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విఆర్వోలు, సర్వేలు పాల్గొన్నారు.

# నాటు బాంబు పేలి పాడి ఆవుకి తీవ్ర గాయాలు

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 28 రిపబ్లిక్ న్యూస్**
నాటు బాబు పేలి పాడావు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం మేరకు... మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ బూటకపల్లి సమీపంలో గల అడవిలో ఆర్ వెంకటరమణ కు చెందిన పాడావు మేస్తుండగా వన్యప్రాణులకు అమర్చిన నాటుబంబును ఆవు కొరకడంతో అది పేలింది. ఈ ప్రమాదంలో పాడావు తీవ్ర గాయాల పాలయింది. ఇటీవల కాలంలో అడవిలో నాటుబంబులు అధికంగా పెడుతున్నారని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు.



# మెదక్ కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 28( రిపబ్లిక్ న్యూస్)**ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను అదనపు ఎస్పీ మహేందర్, అదనపు కలెక్టర్ నగేష్ లతో కలసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఆర్ ఓ బాబు రావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో మొదటి రోజు 18 నామినేషన్లు.




**అందోల్ జనవరి 28. ( రిపబ్లిక్ న్యూస్)** అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో ఎన్నికల భాగంగా మొదటిరోజు బుధవారం 18 నామినేషన్లు వేయడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ 4 కాంగ్రెస్ 7. బిజెపి7 నామినేషన్లు వేయడం జరిగింది.మొదటి రోజు కావడంతో నామినేషన్లు తక్కువగా రావడం జరిగింది.





# రాయలసీమ లిఫ్టును కొనసాగించాలి

### రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి



**కర్నూలు జనవరి 27:** రాయలసీమ లిఫ్ట ప్రాజెక్టును కొనసాగించాలని రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయలసీమకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు బుధవారం ఆయన నగరంలోని ఓ హోటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రజానీకాన్ని నిండా ముంచుతోందని ఆరోపించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంతో పాటు ఇతర పథకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి డిమాండ్ చేయాలన్నారు. ప్రత్యేకించి రాయలసీమ ప్రజల పట్ల జగన్‌మోహన్‌రెడ్డి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. తెలంగాణలో అక్కడ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ ప్రకటన చేసి ఏపీ ముఖ్యమంత్రి పరువుతీశారన్నారు. ఈ విషయంలో జగన్‌మోహన్‌రెడ్డితో పాటు అధికార పార్టీలు కూడా దొందూ దొందే అన్న విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ క్రమంలో సీమ ప్రజలకు జగన్ మోహన్‌రెడ్డి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత లేదా అని నిలదీశారు. వైఎస్ జగన్ బయట ఉంటూ ప్రగల్భాలు పలకడం కాదని అసెంబ్లీకి వెళ్లి గర్జించాలన్నారు. అలా అసెంబ్లీకి వెళ్లలేనప్పుడు రాజీనామా చేసి ఉప ఎన్నికలకు పోవాలన్నారు. రాయలసీమ లిఫ్ట్‌పై తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనలకు కూటమి అధికారికంగా సమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో ఆలస్యం చేస్తే చెడు సంకేతాలు వెళ్తాయన్నారు. ప్రభుత్వం వైఖరిని బట్టి రాయలసీమ రాష్ట్ర సమితి కార్యాచరణ ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు సాదర్‌వలి, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎం.క్రిష్ణ, ఎర్రం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండపై జగన్‌ది అతిపెద్ద మోసం..

### ఆధారాలతో సహా బయటపెట్టిన మంత్రి నిమ్మల



**జనవరి 28( రిపబ్లిక్ న్యూస్) :**
గత వైసీపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలను ఘోరంగా మోసం చేసిందని, పనులు పూర్తికాకుండానే ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించి 'క్రెడిట్ చోరీ'కి పాల్పడిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల నిర్లక్ష్యాన్ని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న పనుల పురోగతిని గణాంకాలు, ఫొటోలతో సహా వివరించారు. 2026 నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశంలో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.గత మార్చి 6న, ఎన్నికలకు ముందు, నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, కానీ ఆ రోజుకు ప్రాజెక్టులో కీలకమైన పనులన్నీ అసంపూర్తిగానే ఉన్నాయని నిమ్మల ఆరోపించారు. "ప్రాజెక్టు పూర్తయితే పండగ వాతావరణం ఉండాలి. కానీ, ఆనాడు 144 సెక్షన్ పెట్టి, రైతు నాయకులను, నిర్వాసితులను హౌస్ అరెస్టులు చేసి పోలీసు పహారా మధ్య ప్రారంభోత్సవం చేయడం, జగన్ ప్రభుత్వ మోసానికి నిలువెత్తు నిదర్శనం" అని ఆయన విమర్శించారు.

# సేవా గుణంతో దైవ అనుగ్రహం పొందండి

### యువతలో ఆధ్యాత్మిక చింతన పెరగాలి

### కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ

### అనంత వేదిక లో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తాం

### దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ




**అనంతపురం ఆధ్యాత్మికం, జనవరి 28, (రిపబ్లిక్ న్యూస్):** మనదేశంలో యువత ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని మారుతున్న కాలానికి అనుగుణంగా నేటి యువతలో మార్పు రావాలని ప్రతి ఒక్కరిలో సేవా గుణం ఉండాలని మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పిలుపునిచ్చారు
అనంతపురం నగరంలోని శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమం దత్త మందిరం నందు నూతనంగా నిర్మించిన అనంత వేదిక కమ్యూనిటీ హాల్ ను బుధవారం శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రారంభించారు. ఆయనతోపాటు శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ వారు పాల్గొన్నారు. నగరానికి చేరుకున్న స్వామీజీకి పెద్ద ఎత్తున దత్త మందిరంలో భక్తులు స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దత్త భక్తులకు ఆశీర్వదించారు ప్రసాదం అందజేశారు.

**తోటి మనిషికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలి**

ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మీ మీ అనుకూలంగా ఉన్న దేవాలయాల్లో అన్నదానము ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అది మీ కుటుంబానికి మంచి చేస్తుందని ప్రతి ఒక్కరూ ఏదో విధంగా తోటి మనిషికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని స్వామీజీ అన్నారు దత్తపీఠం ఆధ్వర్యంలో అనంతపురంలో అనంత వేదిక నిర్మించడం జరిగిందని ఇందులో రాబోవు రోజుల్లో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇది అనంత ప్రజలకు అంకితం ఇస్తున్నామని శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు అనంతపురంలో ప్రతి ఒక్కరూ దత్త మందిరంలో ఏదో విధంగా సేవ చేయాలని తమకు అనుకూలమైనటువంటి రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సేవ ద్వారా దైవ అనుగ్రహం పొందే అవకాశం పుష్కలంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ అలవర్చుకున్న నాడే మన దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని స్వామీజీ ఆకాంక్షించారు.

**స్వామీజీ ఆశయాన్ని నెరవేర్చడానికి దత్త పీఠం ముందుంటుంది**

శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దత్తపీఠం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి మనిషికి సేవ చేయాలన్న స్వామీజీ ఆశయాన్ని నెరవేర్చడానికి దత్త పీఠం ఎప్పుడూ ముందుంటుందని రాబోవు రోజుల్లో చెంచులకు సామూహిక వివాహాలు చేస్తున్నామని ఈ కార్యక్రమంలో దత్త భక్తులందరూ భాగస్వాములు కావాలని విజయానంద తీర్థ స్వామీజీ కోరారు. అనంత వేదిక నిర్మాణంలో సహకరించిన వారికి స్వామీజీ చేతుల మీదుగా అభినందనలు ప్రసాదాలు అందజేశారు. అనంతపురం ట్రస్టు ట్రస్ట్ సభ్యులు తిరుపాల్రెడ్డి శర్మ శ్రీనివాసరెడ్డి సూర్యనారాయణ రెడ్డి తదితరులను స్వామీజీ ఆశీర్వదించారు.

# ముస్లిం, మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇచ్చేది కూటమి ప్రభుత్వం -డైరీ ఆవిష్కరణలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఎన్ఎండి ఫరూక్



**అమరావతి జనవరి 28( రిపబ్లిక్ న్యూస్) :** ముస్లిం, మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఎలక్ట్రిసిటీ ముస్లిం అండ్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ 2026 ను అమరావతిలోని సచివాలయంలో సహచర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో కలిసి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ఉద్యోగ సంఘం నేతలు తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నింటినీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇచ్చేది కూటమి ప్రభుత్వమేనని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముస్లిం, ఇతర మైనారిటీ వర్గాల అభివృద్ధి, అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు.
అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ.. మైనార్టీ సంక్షేమ బోర్డును మొదటిసారి ఏర్పాటు చేసింది తెలుగు దేశం ప్రభుత్వమే అన్నారు. అదే విధంగా ముస్లింలకు, ఇతర మైనారిటీలకు కూటమి ప్రభుత్వంలోనే రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడో పోతుందో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న సంస్కరణలతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కడపలో జరిగిన ఇస్తమా వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం రూ.1.25 కోట్లు విడుదల చేసిందని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సంఘటన ఒక్కటి కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వార్డెన్లు వసతి గృహ విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలి.

### మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.

### ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




**నంద్యాల, జనవరి 28( రిపబ్లిక్ న్యూస్) :**
వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థులను వార్డెన్లు, సిబ్బంది తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా సూచించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వసతులు, పరిశుభ్రత, భోజన నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా పరిశీలించారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, ఆ నిధులు సద్వినియోగం కావాలంటే మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. టాయిలెట్లు, బాత్రూంలను ప్రతిరోజూ శుభ్రపరిచి పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలని తెలిపారు. వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థుల సంఖ్య, వారి విద్యాభ్యాసం, వసతులపై హాస్టల్ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్, వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదువులో ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి పాఠశాలకు హాజరుకావాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో వసతి గృహ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రమించి, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని

# అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత, సమయపాలన తప్పనిసరి.

### ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్. -అన్న క్యాంటీన్‌లో టోకెన్ తీసుకొని భోజనం చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**నంద్యాల, జనవరి 28( రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతను కట్టుదిట్టంగా పాటిస్తూ, నిర్ణీత సమయానికి భోజన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, భోజనశాల, ఆహార తయారీ విధానం, పరిశుభ్రత నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లు పేదలు, కార్మికులు, దినసరి వేతనదారులకు ఉద్దేశించిన సంక్షేమ కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ క్యాంటీన్లలో ఉదయం అల్పాహారంగా ఇడ్లీ, పూరి, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబార్ లను కేవలం రూ.5 లకే అందించడంతో పాటు, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనంగా అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి తప్పనిసరిగా అందించాలన్నారు. అన్న క్యాంటీన్లను నిత్యం శుభ్రపరుస్తూ, పరిశుభ్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భోజనం చేసిన వెంటనే ప్లేట్లు, గ్లాసులు తదితర పాత్రలను శుభ్రపరచడంతో పాటు, వంటగది పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా అన్న క్యాంటీన్‌లో టోకెన్ తీసుకొని భోజనం చేసి, భోజన నాణ్యత, రుచి, సమయపాలనపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆహార పట్టికలు, రిజిస్టర్లు తదితర రికార్డులను పరిశీలించి, లోపాలు లేకుండా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

# కీర్తిచక్ర మేజర్‌కు ఏపీ ప్రభుత్వం భారీ నజరానా..

## రూ.1.25 కోట్ల నగదు బహుమతి

**అమరావతి, జనవరి 28( రిపబ్లిక్ న్యూస్) :** కీర్తి చక్ర పురస్కార గ్రహీత, మేజర్ మల్లా రామ్‌గోపాల్‌నాయుడికి ఏపీ ప్రభుత్వం భారీ నగదు బహుమతి ప్రకటించింది. ఆయనకు రూ. 1.25 కోట్లు అందిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు ఉత్తర్వులిచ్చారు. మేజర్ రామ్‌గోపాల్‌నాయుడు స్వస్థలం శ్రీకాకుళం జిల్లాలోని సంతబొమ్మాళి మండలం నగిరిపెంట గ్రామం.



2023 అక్టోబర్ 26న జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో జరిగిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో మేజర్ రామ్‌గోపాల్ నాయుడు అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రాణాలకు తెగించి ఉగ్రవాదులతో పోరాడి, తన సహచర సైనికుల ప్రాణాలను కాపాడారు. ఆయన వీరత్వానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2024 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కీర్తి చక్ర పురస్కారాన్ని ప్రకటించింది. కుప్వారా జిల్లాలో ఉగ్రవాదులు చొరబడ్డారన్న సమాచారంతో రామ్‌గోపాల్ నాయుడు బృందం గాలింపు చర్యలు చేపట్టింది. స్థానిక ఇళ్లలో దాక్కున్న ఐదుగురు ఉగ్రవాదులు సైన్యంపై కాల్పులు జరపగా, మేజర్ రామ్‌గోపాల్ ఏమాత్రం వెనకాడకుండా ఎదురుదాడికి దిగారు. అత్యంత సమీపం నుంచి ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. మరో ఉగ్రవాది గ్రెనేడ్ విసరగా, చాకచక్యంగా తప్పించుకుని అతడిని కూడా హతమార్చారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.

సాయుధ బలగాల్లో 'చక్ర' అవార్డులు పొందిన వారికి నగదు బహుమతులు అందించాలన్న ప్రభుత్వ విధానంలో భాగంగా ఏపీ సర్కార్ ఈ ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. శౌర్య పురస్కారం అందుకున్న ఏకైక తెలుగు మేజర్‌గా ఆయన ప్రశంసలు అందుకుంటున్నారు.

# రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై జనసేన చర్యలు.. విచారణకు కమిటీ




**అమరావతి, జనవరి 28( రిపబ్లిక్ న్యూస్) :** ఏపీ రాజకీయాల్లో కలకలం రేపిన రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారంలో జనసేన పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీధర్‌పై ఓ మహిళ చేసిన ఆరోపణలు, విడుదల చేసిన వీడియోల నేపథ్యంలో ఈ అంశంపై విచారణ జరిపేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని నియమించింది. విచారణ పూర్తయ్యేంత వరకు శ్రీధర్‌ను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. ఈ మేరకు జనసేన పార్టీ ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. "తిరుపతి జిల్లా రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీ అరవ శ్రీధర్‌పై ప్రసార మాధ్యమాలలో వచ్చిన వార్తలు, ఒక మహిళ చేసిన ఆరోపణలపై విచారణ చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది" అని ప్రకటనలో పేర్కొంది. టి. శివశంకర్, తంబళ్ళపల్లి రమాదేవి, టి.సి. వరుణ్‌లతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఏడు రోజుల్లోగా కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను ఆదేశించారు. ఆరోపణల్లోని నిజానిజాలను విచారించి, వారం రోజుల్లోగా పార్టీకి నివేదిక సమర్పించాలని కమిటీకి సూచించారు. ఈ నివేదికను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం ఉంటుందని, అప్పటివరకు శ్రీధర్ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనరాదని జనసేన స్పష్టం చేసింది.

# ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీ

**అమరావతి, జనవరి 28( రిపబ్లిక్ న్యూస్) :** ఏపీలోని పింఛనుదారులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతినెలా అందించే పింఛన్లను ఈసారి ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన పింఛను డబ్బులను ఈ నెల 31వ తేదీనే లబ్ధిదారులకు అందజేయనుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అవసరమైన నగదును ఈ నెల 30 నాటికే సచివాలయాలకు పంపించేందుకు చర్యలు చేపట్టారు. సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేస్తారు. అయితే, ఈసారి ఫిబ్రవరి 1న రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు ఆదివారం కూడా వచ్చింది. ఈ కారణాల వల్ల సచివాలయ ఉద్యోగులతో పింఛన్ల పంపిణీ చేయించడం ఇబ్బంది అవుతుందని భావించిన ప్రభుత్వం, ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పింఛన్ల పంపిణీ తేదీలను ఇలా మార్చడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా పలు సందర్భాల్లో ప్రభుత్వం ఒకటో తేదీకి ముందే పింఛన్లు పంపిణీ చేసింది. సాధారణంగా నెల మొదటి తేదీన సెలవు దినం వచ్చినప్పుడు, లబ్ధిదారుల సౌకర్యం కోసం ముందుగానే నగదు పంపిణీ చేస్తున్నారు. ఇటీవలే జనవరి 1న నూతన సంవత్సరం సెలవు కావడంతో డిసెంబర్ 31నే పింఛన్లు అందజేశారు. ఇప్పుడు అదే తరహాలో ఫిబ్రవరి నెల పింఛన్లను కూడా ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించారు.

# శబరిమల బంగారం కేసులో కీలక మలుపు..

## వీడిన చిక్కుముడి!

**అమరావతి, జనవరి 28( రిపబ్లిక్ న్యూస్) :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన శబరిమల గర్భగుడి స్వర్ణ బంధనం (బంగారు తాపడం) చోరీ కేసులో కీలక పురోగతి లభించింది. గర్భగుడి తలుపులను మార్చలేదని, వాటిపై ఉన్న రాగి రేకుల మీద నుంచి బంగారు పొరను మాత్రమే నేర్పుగా దోచుకున్నారని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. ఈ మేరకు విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ శాస్త్రవేత్తలు సమర్పించిన నివేదికను, ప్రత్యేక దర్యాప్తు బృందం బుధవారం కేరళ హైకోర్టుకు సమర్పించింది.



ప్రస్తుతం గర్భగుడికి ఉన్నవి అసలైన రాగి రేకులేనని, వాటిని మార్చలేదని వీఎస్ఎస్‌సీ శాస్త్రవేత్తలు తమ నివేదికలో స్పష్టం చేశారు. తలుపుల చెక్క ఫ్రేమ్‌వర్క్ (స్థానికంగా 'కట్టిల్' అంటారు) కూడా పాతదేనని నిర్ధారించారు. దొంగిలించబడింది ఘనమైన బంగారం కాదని, రాగి రేకులపై ఉన్న బంగారు పొర మాత్రమేనని తేల్చారు. కొన్ని రేకులపై బంగారం శాతం గణనీయంగా తగ్గడాన్ని బట్టి, రసాయనాలను ఉపయోగించి బంగారాన్ని వేరు చేసి ఉంటారని అంచనా వేశారు. రేకులపై కనిపించిన మార్పుల వల్ల వాటిని పూర్తిగా మార్చేసి ఉంటారని ఇప్పటివరకు ప్రచారం జరిగింది. అయితే, బంగారం వెలికితీతకు ఉపయోగించే పాదరసం వంటి రసాయనాల ప్రయోగం వల్లే వాటి ఉపరితలంలో మార్పులు వచ్చాయని, భౌతికంగా వాటిని మార్చలేదని శాస్త్రవేత్తలు వివరించారు. ఈ వాదనతో అంతర్జాతీయ ముఠాలకు విక్రయించి ఉంటారన్న ఊహాగానాలకు తెరపడినట్టయింది.

ఈ కేసుకు సంబంధించి మరిన్ని విశ్లేషణలు కొనసాగుతున్నాయని, పాత గర్భగుడి తలుపుల నమూనాలతో పోల్చి తుది నివేదికను త్వరలోనే సమర్పిస్తామని వీఎస్ఎస్‌సీ అధికారులు సిట్‌కు తెలిపారు. ఈ శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తునకు స్పష్టమైన దిశానిర్దేశం లభించింది. గర్భగుడి నిర్మాణాలను మార్చకుండా, కేవలం రసాయన ప్రక్రియ ద్వారా బంగారాన్ని ఎలా దొంగిలించారు, ఈ నేరం వెనుక ఉన్నదెవరు అనే కోణంలో ఇప్పుడు విచారణ జరగనుంది.

# చుక్కలనంటిన పసిడి, వెండి..

## రికార్డు స్థాయిలో పెరిగిన ధరలు

**అమరావతి, జనవరి 28( రిపబ్లిక్ న్యూస్) :** బంగారం, వెండి ధరల పరుగు ఆగడం లేదు. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ అనిశ్చితుల కారణంగా పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తుల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో పసిడి, వెండికి డిమాండ్ పెరిగి ధరలు రికార్డు స్థాయికి దూసుకెళ్తున్నాయి.




తాజాగా బంగారం ధర పది గ్రాములకు రూ.3,220 మేర పెరిగింది. వెండి సైతం కిలోకు ఏకంగా సుమారు రూ.10,000 పెరగడం గమనార్హం. ఈరోజు ఉదయం 11:00 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,65,170కి చేరింది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,950 పెరిగి రూ.1,51,400 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే పరిస్థితి ఉంది. అక్కడ 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,65,300 ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.1,51,550గా నమోదైంది. మరోవైపు బంగారం బాటలోనే వెండి కూడా పరుగులు పెడుతోంది. నిన్నటితో పోల్చితే కిలో వెండిపై రూ.10,000 పెరిగి, హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.4,00,000కి చేరింది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.3.8 లక్షలుగా ఉంది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వైఎస్సార్ నుంచి అజిత్ పవార్ వరకూ..!

## గగనతలంలో ప్రాణాలు కోల్పోయిన ఎందరో ప్రముఖులు

**న్యూఢిల్లీ, జనవరి 28:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ సీనియర్ నాయకుడు అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించడం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. భారత్‌లో ఇప్పటి వరకూ జరిగిన విమాన ప్రమాదాల్లో ఎందరో ప్రజా నేతలు ప్రాణాలు కోల్పోయారు. తాజా దుర్ఘటన రాజకీయ ప్రముఖుల గగనతల ప్రయాణాల్లో భద్రతా వైఫల్యాలను మరోసారి ఎత్తిచూపింది. గత కొన్ని దశాబ్దాల్లో విమాన, హెలికాప్టర్ ప్రమాదాల్లో మరణించిన ప్రముఖ రాజకీయ నేతల వివరాలు ఇవీ...



### దోర్జీ ఖండు (2011)

అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న దోర్జీ ఖండు 2011 ఏప్రిల్ 30న తవాంగ్ జిల్లా సమీపంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. హిమాలయ ప్రాంతంలో వాతావరణంలో అనిశ్చితి కారణంగా టేకాఫ్ తీసుకున్న కాసేపటికే హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. రోజుల తరబడి గాలింపు చర్యలు చేపట్టిన వైమానిక దళం, సైన్యం.. దట్టమైన అటవీ ప్రాంతంలో శిథిలాలను గుర్తించాయి.

### వైఎస్ రాజశేఖరరెడ్డి (2009)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి 2009 సెప్టెంబరు 2న హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. రాజకీయ పర్యటన కోసం హైదరాబాద్ నుంచి చిత్తూరు జిల్లాకు వెళుతుండగా ఆయన ప్రయాణిస్తున్న బెల్ 430 హెలికాప్టర్.. ప్రతికూల వాతావరణం కారణంగా నల్లమల అటవీ ప్రాంతంలో కుప్పకూలిపోయింది.

### ఓంప్రకాశ్ జిందాల్, సురేంద్ర సింగ్ (2005)

జిందాల్ గ్రూపు వ్యవస్థాపకుడు, హరియాణా మంత్రి ఓంప్రకాశ్ జిందాల్, వ్యవసాయ మంత్రి సురేంద్ర సింగ్ ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్ సమీపంలో 2005 మార్చి 3న జరిగిన కింగ్ కోబ్రా హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.

### జీఎంసీ బాలయోగి (2002)

అప్పటి లోక్‌సభ స్పీకర్, టీడీపీ నాయకుడు బాలయోగి 2002 మార్చి 3న జరిగిన బెల్ 206 హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. వాతావరణం అనుకూలించక ఆ హెలికాప్టర్ కృష్ణా జిల్లాలో కూలిపోయింది.

### మాధవరావు సింధియా (2001)

కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మంత్రి మాధవరావు సింధియా 2001 సెప్టెంబరు 30న ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురి సమీపంలో జరిగిన బీచ్‌క్రాఫ్ట్ సీ90 విమాన ప్రమాదంలో చనిపోయారు. ఢిల్లీ నుంచి కాన్పూర్ వెళ్తున్న విమానం వాతావరణం ప్రతికూలంగా మారడంతో టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది.

# అజిత్ పవార్ మరణం.. పైలట్ల నుంచి అలాంటి కాల్ రాలేదు

## : డీజీసీఏ కీలక విషయం వెల్లడి

**జనవరి 28( రిపబ్లిక్ న్యూస్) :** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం కూలిపోయిన ఘటనపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. ల్యాండింగ్ సమయంలో రన్ వేను గుర్తించడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు పేర్కొంది. మొదటిసారి రన్ వేపై విమానం ల్యాండింగ్‌కు పైలట్ ప్రయత్నించారని, కానీ సరిగ్గా కనిపించకపోవడంతో గాల్లోనే చక్కర్లు కొట్టినట్లు వెల్లడించారు.



రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించే ముందు గో అరౌండ్ పాటించినట్లు సమాచారం ఉందని, ఈ సమయంలో పైలట్ల నుంచి ఆపదలో ఉన్నామని తెలియజేసే ఎలాంటి మేడే కాల్స్ రాలేదని డీజీసీఏ కీలక విషయం వెల్లడించింది. బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

# అనంతలో బడి బస్సు దగ్ధం

## విద్యార్థులు క్షేమం

**పుట్లూరు, జనవరి 28:** అనంతపురం జిల్లా పుట్లూరు మండలం చింతకుంట గ్రామ సమీపంలో ప్రైవేటు పాఠశాల బస్సు అగ్నికి ఆహుతైంది. పుట్లూరులోని శ్రీరామ గ్లోబల్ స్కూల్ బస్సు బుధవారం సాయంత్రం విద్యార్థులను ఎక్కించుకొని కడవకల్లు వెళుతుండగా చింతకుంట వద్ద ఉన్నట్లుండి ఆగిపోయింది. డ్రైవర్ బస్సు దిగి పరిశీలించగా, బస్సు కింది భాగంలో మంటలు కనిపించాయి. దీంతో వెంటనే విద్యార్థులను కిందకు దించేశారు. ఆతర్వాత మంటలు పెరిగి బస్సు దగ్ధమైంది. బస్సులోని సుమారు 20 మంది విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. వారిని మరో బస్సులో ఇళ్లకు తరలించారు. బస్సు ఫిట్‌నెస్ సరిగా లేకపోవడంతోనే ప్రమాదం జరిగిందని సమాచారం





# సమస్యలతోనే పరిపాలిస్తారా

# సర్దుబాటు చేసుకుంటారా



వైయస్సార్సీపి అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

- సంబంధం లేని వాటిలో ఇరికించడం సరైనదేనా
- చైర్మెన్ స్వప్న.. ఎమ్మెల్యే దగ్గుబాటికి వ్యతిరేకమేనా
- నాయకుల దాహానికి పింఛన్ లబ్ధిదారులు బలి
- వివాదాల్లో ఉండడం ఎమ్మెల్యే పదవికి గండం
- ఎమ్మెల్యే దగ్గుపాటి పై స్పెషల్ ఫోకస్



అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**రిపబ్లిక్ బ్యూరో అనంతపురం జనవరి 28:**

అనంతపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ నిత్యం సమస్యల్లో చిక్కుకుంటున్నాడు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తన అనుచరులు భూ కబ్జాలు, రౌడీయిజం, దందాలతో నగరం దద్దరిల్లి పోతోంది. ఈ సమస్యలకు చెక్ పెడతారా... లేదా ఈ సమస్యల్లో చిక్కుకుంటారా అనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. గత కొద్దిరోజులుగా నంబూర్ వైన్స్ తగులు పెట్టి ఆపై
దాడి చేసి భయభ్రాంతులకు గురి చేశారు. తగుల పెట్టిన వారిలో ఎమ్మెల్యే ముఖ్య అనుచరులు గంగారం ను ఇటీవల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

అందులో భాగంగా రుద్రంపేట లో ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫక్రుద్దీన్ పై దాడి చేసి డబ్బులు డిమాండ్ చేశారు. అంతకుముందు సాయి నగర్ ఆరవ క్రాస్ లోనున్న ఆస్రా నేత్రాలయ బిల్డింగ్ ను కబ్జా చేసేందుకు పూనుకున్నారు. నగరంలో తరచూ భూతందాలు, అక్రమ రిజిస్ట్రేషన్ లతో ప్రజల సొమ్మును కాజేసేందుకు కుట్రపన్నారు. ఇన్ని సమస్యల సుడిగుండంలో మొదటిసారిగా గెలుపొందిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చిక్కుకోవడం వివాస్పదమే..

### విభేదాలు ఉంటే కలిసి చర్చించుకుని ముందుకు పోవాలి

లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ స్వప్న స్థలం టిడిపి నాయకులు కబ్జా చేశారు అంటూ ఏకంగా పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి కూటమి ప్రభుత్వ నాయకులపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కూటమి ప్రభుత్వంలో ఉంటూ టిడిపి నాయకులు పై ఆరోపణలు చేయడం సరైనది కాదని తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. ఎక్కడైనా సమస్యలు విభేదాలు ఉంటే అందరం కలిసి చర్చించుకుని ముందుకు పోవాలని ఎమ్మెల్యే సూచించిన సంగతి తెలిసిందే. కానీ అధికార పార్టీ నాయకులే తమ భూములను కబ్జా చేశారంటూ లింగాయత్ కార్పొరేషన్ చైర్ పర్సన్ స్వప్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు వ్యతిరేకంగా చైర్ పర్సన్ స్వప్న జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం అర్బన్ నియోజకవర్గంలో చర్చనీయాంసంగా మారింది.

**రిపబ్లిక్ స్పెషల్ ఫోకస్ అనంతపురం**

### వైసీపీ నాయకులు పదేపదే ఊదరగొడుతున్నారా

ఇటీవల అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో
ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించి తమకు సంబంధం లేని విషయాలలో ఇరికించడం సరైనది కాదని విజ్ఞప్తి చేశారు. అయితే
ప్రతిపక్ష పార్టీ నాయకులు పదేపదే తమపై ఆరోపణలు చేస్తూ ఉన్నారని తాను సుపరి పాలన అందిస్తున్నప్పటికీ
విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన సంగతి విదితమే. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల్లో దాడులు, దౌర్జన్యాలకు, భూ కబ్జాలకు పాల్పడుతూ అర్బన్ ఎమ్మెల్యే వ్యవహరి స్తున్నారంటూ వైసీపీ నాయకులు పదేపదే ప్రెస్ మీట్ లు పెట్టి ఊదరగొడుతున్నారని తమకు ఎలాంటి సంబంధం లేని వాటిలో ఇరికించడం సరైనది కాదని, ఎవరు తప్పు చేసినా చట్టం తన పనితాను చేస్తుందని చెప్పుకొచ్చారు.

### బూతు పురాణం సోషల్ మీడియాలో ఇటీవల వైరల్

గుల్జార్ పేట్ లో రోడ్డు విస్తరణలో భాగంగా టిడిపి జాతీయ జెండా కట్టను వైసిపి నాయకులు తొలగించారంటూ
ఇరు వర్గాలు ఘర్షణ పడిన సంగతి తెలిసిందే. నగరంలో
ఏదో ఒక చోట, తరచూ వైసిపి వర్సెస్ టిడిపి ఒకరిపై ఒకరు
గొడవలకు దిగి కేసులు పెట్టుకున్న సంగతి తెలిసిందే.
సాయి నగర్ ఆరవ క్రాస్ లో ఉన్న ఆస్రా కంటి ఆసుపత్రి నిర్వాహకురాలు భర్త పై ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ బూతు పురాణం సోషల్ మీడియాలో ఇటీవల వైరల్ అయింది.
వీటిని వైసీపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు
అయితే తరచూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్
ఏదో ఒక విషయంలో ఎక్కడో ఒకచోట ఆయన మాట్లాడే సంభాషణలు అయితేనేమి, ఆయన అనుచరులు దాడులు చేసిన విషయాలు అయితేనేమి పదేపదే వెలుగులోకి వస్తున్నాయి.

### అనుచరులు జిల్లా జైలుకు రిమాండ్ కు వెళ్లడం

రాష్ట్ర అధిష్టానం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పై విచారణ చేపట్టనుందా. లేక వదిలేసే ప్రసక్తి ఏమైనా ఉందా అన్న అనుమానాలు నగర ప్రజల్లో విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. మొదటిసారిగా రాజకీయం అనుభవం లేని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తను వ్యాపార రంగం నుంచి వచ్చినప్పటికీ అనుభవాలను నివృత్తి చేసుకోలేక... వివిధ సమస్యల్లో ఇరుక్కోవడం, ఆయన అనుచరులు జిల్లా జైలుకు రిమాండ్ కు వెళ్లడం.... లాంటివి ఆయన మెడకు చుట్టుకుని తలనొప్పిగా మారాయి. వాటి నుంచి బయటపడేందుకు దగ్గుపాటి విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ...ఆ ప్రయత్నాలన్ని విఫలమయ్యాయి. కుదుటుగా లేని అర్బన్ ఎమ్మెల్యే తరచూ వివాదాల్లో ఉండడమే ఎమ్మెల్యే పదవికి గండం ... నివృత్తి చేసుకోకపోతే... సమస్యలు సుడిగుండంలో మునగక తప్పదు. వాటి నుండి బయట పడేందుకు అధికార పార్టీ నాయకులతో , తన ముఖ్య అనుచరులతో ఖచ్చితంగా నివృత్తి చేసుకోవాలి. లేదంటే రానున్న పంచాయతీ ఎన్నికల్లో దగ్గుపాటికి ఓటమి తప్పదు.

### గెలుపు దిశగానా లేక ఓటమి దిశగానా

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించినందుకు గతంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభ ఉమ్మడి అనంతపురం జిల్లాలో విజయవంతం అయ్యింది. అయితే నగరంలో గత వైఎస్సార్సీపి పార్టీ గెలుపొందినందుకు సహకరించిన వారిని దృష్టిలో పెట్టుకుని అర్బన్ కూటమి నాయకులు పింఛన్లను తొలగించారని చర్చనీయంగా మారాయి. అధికార పార్టీ నాయకుల దాహానికి పింఛన్ లబ్ధిదారులు బలైపోయారు. ఒక అర్బన్ నియోజకవర్గంలో వందల సంఖ్యలో పింఛన్లను తొలగించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో కూటమి నాయకులకు సరిపోని వారి వైసిపి పార్టీ అనుకూల వ్యక్తుల ఫిజికల్ ఛాలెంజర్స్ పింఛన్ లను ఉద్దేశపూర్వకంగానే పెండింగ్ లో పెట్టారని విమర్శలు వెళ్ళు వెత్తుతున్నప్పటికీ అధికారి పార్టీ నాయకులు స్పందించిన పాపను పోలేదు. అర్బన్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పింఛన్లను అందజేయాల్సి ఉంది.

### అనుచరుల అలజడికి ఎమ్మెల్యే అండదండలు

ప్రశాంతతగా ఉన్న నగరంలో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు అలజడులు సృష్టిస్తున్నారు. స్థిరపడ్డ వ్యాపారులను, వివిధ వర్గాల వారిని బెదిరించడం వారికి అధికారులు పోలీసులు తొత్తుగా వ్యవహరించడం సర్వసాధారణంగా మారింది. నగరంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇల్లు నిర్మించుకోవాలంటే కచ్చితంగా అర్బన్ ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిందే.
ఎమ్మెల్యే అనుమతి లేనిదే నగరంలో చిన్న ఇల్లు కూడైనా నిర్మించుకోవడం కష్టంగానే మారింది. సుదూర వివిధ ప్రాంతాల నుంచి వేల కుటుంబాలు అనంతపురం నగరానికి వలసి వచ్చి జీవనోపాధి పొందుతున్నప్పటికీనీ వారిని బెదిరించి దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్నారు.

### ఏకంగా 2.5 ఎకరాల భూమి కబ్జా

రాజీవ్ కాలనీ పంచాయతీలో ఏకంగా 2.5 ఎకరాల భూమిని కబ్జా చేశారు. నారాయణపురంలో స్వప్న పూర్వికుల 43 సెంట్లు స్థలం. కనకదుర్గమ్మ అనే మహిళ రోడ్డు ప్రమాదంలో మరణించిన అనంతరం జిపిఏ ఉందని ఆ ఇంటి సీసీ కెమెరాలు పగలగొట్టి దౌర్జన్యంగా కబ్జా చేసి, ఆ కుటుంబ సభ్యులపై దాడి చేసిన ఘటన అత్యంత అమానుషం. అందులో భాగంగాఇటీవల తరచూ భూ వివాదాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇరుక్కోవడం సంచలనాత్మకంగా మారిన విషయం తెలిసిందే. దాడులు, దౌర్జన్యాలు, భూ కబ్జాలకు పాల్పడుతూ తమ అనుచరులు జిల్లా జైలుకు రిమాండ్ కు వెళ్లడం దగ్గుబాటికి తలనొప్పిగా మారింది. దగ్గుపాటికి సొంత పార్టీ వారే పొమ్మనలేక పొగ పెడుతున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. అధికారి పార్టీ నాయకులే కొంతమందికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని తరచూ వివాదాల్లో నెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.
ఎమ్మెల్యే వర్గీయుల ఆగడాల పై తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.
అర్బన్ నియోజకవర్గంలో జరుగుతున్న విషయాలను కొంతమంది అధిష్టానానికి చేరవేస్తున్నట్లు తెలుస్తోంది.
దగ్గుపాటి ప్రసాద్ వీటిపై ఎందుకు ఫోకస్ పెట్టలేదో అర్థం కాని పరిస్థితి నెలకొంది. తన వెంటే ఉంటూ... నమ్మతగిన వ్యక్తులుగా ఉంటూ... కొంతమంది దగ్గుపాటిపై విమర్శలే కాక.. ఏకంగా ప్రెస్ మీట్ లు పెట్టి ఊదరగొడు తున్నప్పటికీ... పక్కా లెక్క తేల్చకుండా ఎందుకు ఉన్నారో ఆయన విజ్ఞతకే తెలుసు. కాలం కలిసి రానప్పుడు సమయపాలన ముఖ్యమే... అంతకంటే నివృత్తి కూడా ముఖ్యమే... కానీ వీటన్నిటినీ పక్కన పెట్టి దగ్గుపాటి ఏకపక్ష ధోరణితో వ్యవహరించడం సరైన దేనా... ఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి









లింగాయత్ కార్పొరేషన్ చైర్ పర్సన్ స్వప్న



ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్య అనుచరుడు గంగారం

అర్బన్ నియోజకవర్గంలో సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీటిని పెడచెవిన పెడితే రాబోవు రోజుల్లో రానున్న పంచాయతీ ఎన్నికల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఒంటరి ప్రయాణానికి నష్టం వాటిల్లుతుందని చెప్పకనే చెప్పవచ్చు. ఎమ్మెల్యే దగ్గుపాటి సమస్యలతోనే పరిపాలిస్తారా లేక సమస్యలను సర్దుబాటు చేసుకుంటారా లేదా... అనేది వేచి చూడాల్సిందే...

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com